జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 302 విశాఖపట్నం గురువారం 29 జూన్2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## చదువుల్లో అంటరానితనాన్ని...

# తుదముట్టించాం

## ముఖ్యమంత్రి వైఎస్.జగన్



కురుపాం (పార్వతీపురం మన్యం) : వరుసగా నాలుగో ఏడాది 2022–23 విద్యా సంవత్సరానికి సంబంధించి 'జగనన్న అమ్మ ఒడి' నిధులను సిఎం వైఎస్.జగన్ నేడు విడుదల చేయనున్నారు. పది రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహించి 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ.6,392.94 కోట్లు నిధులను జమ చేయనున్నారు. బుధవారం పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటన కోసం గన్నవరం విమానాశ్రయం నుంచి విశాఖపట్నంకు ముఖ్యమంత్రి బయలుదేరారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని కురుపాంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక వద్దకు సిఎం జగన్ చేరుకున్నారు. డిప్యూటీ సిఎం రాజన్న దొర, పుష్పశ్రీవాణి, ఎమ్మెల్యేలు, ఎంపీలు కలిసి ముఖ్యమంత్రి జగన్‌కు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రసంగం అనంతరం... కాసేపట్లో నాలుగో విడత జగనన్న అమ్మఒడి కార్యక్రమాన్ని సిఎం జగన్ ప్రారంభించారు. ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, మంత్రి బత్స సత్యనారాయణ ప్రసంగించారు. సిఎం వైఎస్.జగన్ మాట్లాడుతూ.. పదిరోజులపాటు పండుగలా జగనన్న అమ్మ ఒడి కొనసాగుతోందన్నారు. అన్ని స్కూల్స్, కాలేజీల విద్యార్థుల తల్లుల ఖాతాల్లో అమ్మ ఒడి నిధులు జమవుతున్నాయని తెలిపారు. అవినీతి, వివక్ష లేకుండా నేరుగా నిధులు అందజేస్తున్నామన్నారు. తల్లులు తమ పిల్లలను బడికి పంపించేందుకే అమ్మ ఒడి పథకం ప్రారంభించామని అన్నారు. ప్రపంచస్థాయిలో పిల్లలు పోటీపడేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రపంచాన్ని ఏలే పరిస్థితికి పిల్లలు రావాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. (మిగతా 2లో..)

# ముందస్తు సెలక్షన్..

## అభ్యర్థుల ఎంపికపై చంద్రబాబు కసరత్తు..



అమరావతి, : తెలుగుదేశం పార్టీ సార్వత్రిక ఎన్నికల కోసం సిద్ధమవుతోంది. ముందస్తు ఎన్నికలు ఖాయమని భావిస్తు న్న ఆ పార్టీ అభ్యర్థుల ఎంపికపై దృష్టి పెట్టింది. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ముందస్తుగానే అభ్యర్థులను ప్రకటించే యోచనలో ఉన్న టీడీపీ అధిష్టానం ఇప్పుడు ఆ మేరకు కసరత్తును మొదలు పెట్టింది. నియోజకవర్గాల వారీగా నేతల పని తీరుపై ఓ కన్నేసిన అధిష్టానం ఇప్పుడు సర్వేలను మొదలుపెట్టింది. గతంలో చేసిన సర్వే నివేదికలు, పార్టీ వ్యూహకర్తలు ఇచ్చిన సమాచారం, ప్రస్తుతం సేకరించిన వివరాల ఆధారంగా అభ్యర్థుల కూర్పుపై చంద్రబాబు కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా నియోజకవర్గాల్లో స్థానిక ప్రజల నాడీ, క్యాడర్‌కు అనుగుణంగా ఉన్న నేతలకు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చే ఆలోచనలో ఉన్నారు. ఇప్పటికే కొన్ని నియోజక వర్గాల్లో ఈ మేరకు మార్పులు, చేర్పులు చేసిన అధిష్టానం ఇప్పుడు తాజాగా సర్వేలు నిర్వహిస్తూ నివేదికలను తయారు చేస్తోంది. పార్టీ అధికారంలోకి రావాలంటే ముందు సంస్థాగత ప్రక్షాళన అవసరమని నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు ఆ దిశగానే నిర్ణయాలు తీసుకుంటున్నారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను ఆయన స్వయంగా తెలుసుకుంటూ గెలుపు గుర్రాలకు మాత్రమే టిక్కెట్లు ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారు. గతంలో మాదిరిగా ఎటువంటి ఒత్తిళ్ళు , ఇతర అంశాలు ప్రభావితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇప్పటికే పార్టీ నేతలకు ఇదే అంశాన్ని చంద్రబాబు స్పష్టం చేశారు. కేవలం పని తీరు, నియోజకవర్గాల్లో ఉన్న పరిస్థితులు ఆధారంగా టిక్కెట్లు ఇస్తామని ఎటువంటి ఒత్తిడికి లొంగేది లేదని తేల్చి చెప్పారు. (మిగతా 2లో..)

## జులై మూడో వారం నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..



ఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు కేంద్రం సిద్ధమవుతోంది. జులై మూడో వారం నుంచి ఈ సమావేశాలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అయితే సమావేశాల తేదీలను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. జులై 17 లేదా 20వ తేదీన సమావేశాలు ప్రారంభమవుతాయని, ఆగస్టు 10న ముగియవచ్చని తెలిపాయి. కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ ఒకటి రెండు రోజుల్లో తేదీలను ఖరారు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.. అయితే, ఈ సమావేశాలు కొత్త పార్లమెంట్ భవనంలో జరుగుతాయా? లేక ప్రస్తుతం ఉన్న భవనంలోనే కొనసాగుతాయా? అనే విషయంలో మాత్రం స్పష్టత రావాల్సి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెల రోజులక్రితం కొత్త పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించినప్పటికీ.. అందులో ఇంకా కొన్ని పనులు కొనసాగుతున్నాయి. కొత్త పార్లమెంటు భవనం సమావేశాలను నిర్వహించడానికి పూర్తిగా సిద్ధం కాకపోతే.. పాత భవనంలోనే వర్షాకాల సమావేశాలు జరిగే అవకాశం ఉండొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. కాగా, ఈ సమావేశాల్లో ఢిల్లీపై కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ప్రధానంగా నిలిచే అవకాశం ఉంది..

## ఏకాభిప్రాయంతోనే ఉమ్మడి పౌరస్మృతి అమలు చేయాలి : ఆప్



న్యూఢిల్లీ : మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ)గురించి ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించగా ఇప్పుడీ అంశం హాట్ టాపిక్‌గా మారింది. ఉమ్మడి పౌరస్మృతిని ముందుగా హిందువులకు వర్తింప చేయాలని విపక్షాలు పట్టుబట్టగా తాజాగా ఈ వ్యవహారంపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) స్పందించింది. యూసీసీ అమలు చేసే ముందు అన్ని మతాల ప్రతినిధులు, రాజకీయ పార్టీలతో విస్తృతంగా చర్చించాలని ఆ పార్టీ స్పష్టం చేసింది. తాము యూసీసీకి మద్దతిస్తామని, అయితే దీనిపై ఏకాభిప్రాయం అవసరమని ఆప్ కార్యదర్శి సందీప్ పాఠక్ తేల్చిచెప్పారు. ఉమ్మడి పౌరస్మృతి ఉండాలని రాజ్యాంగంలోని ఆర్టికల్ 44 కూడా నిర్దేశిస్తోందని అన్నారు. ఎన్నికలు ముంచుకొచ్చిన ప్రతిసారీ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ, కేంద్ర ప్రభుత్వం సున్నితమైన, వివాదాస్పద అంశాలను తెరపైకి తెస్తాయని పాఠక్ పేర్కొన్నారు. యూసీసీ అమలు పట్ల కానీ, పరిస్థితిని చక్కదిద్దడం పట్ల కానీ కాషాయ పార్టీకి ఎలాంటి ఆసక్తి లేదని ఆప్ నేత మండిపడ్డారు. గందరగోళ వాతావరణం సృష్టించి సమాజంలో చీలిక తేవడం ద్వారా ఎన్నికల్లో పోరాడవచ్చనే ఆరాటమే బీజేపీలో కనిపిస్తుందని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేండ్లలో ప్రధాని నరేంద్ర మోదీ ఏమైనా పనులు చేసి ఉంటే ఎన్నికల్లో అది కాషాయ పార్టీకి కలిసివచ్చేదని, కానీ ఆయన ఏ పనీ చేయనందునే యూసీసీ ఊతంతో ఎన్నికల్లో గట్టెక్కాలని మోదీ ప్రయత్నిస్తున్నారని అన్నారు.



## బీహార్ లో కూలిన మరో వంతెన.. నెల వ్యవధిలో మూడో ఘటన

బీహార్ :మరో వంతెన కూలిపోయింది. ఈనెల 4వ తేదీన ఖగడియా జిల్లా భగల్ పూర్ లో గంగానదిపై నిర్మిస్తున్న వంతెన కూలిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కిషన్ గంజ్ జిల్లాలో మెచ్చి నదిపై నిర్మాణంలో ఉన్న వంతెన కూలింది. తాజాగా గంగానదిపై తాత్కాలికంగా నిర్మించిన మరో వంతెన కూలిపోయింది. బీహార్ లోని వైశాలి జిల్లాలో గంగానదిపై నిర్మించిన తాత్కాలిక వంతెనలోని కొంత భాగం బుధవారం కూలిపోయింది. బలమైన గాలుల కారణంగా కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. ఆ సమయంలో వంతెన దాటుతున్న కొందరు చిక్కుకుపోయినట్లు చెప్పారు. జూన్ 20 నాటికి వంతెనను కూల్చివేయాల్సి ఉండగా.. ఇంతలోనే వంతెన కూలిపోయినట్లు చెప్పారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని తెలిపారు. కాగా నెల రోజుల వ్యవధిలోనే మూడో ఘటన కావడం గమనార్హం.


ఆహ్వానం

24 ANNIVERSARY

SUPPORT TO EDUCATION IS SUPPORT TO NATION.

కీ.శే.కటికల రామకోటి గారి 21 వ వర్ధంతి సందర్భంగా

కీ.శే.కటికల కాంతమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ & స్నేహ క్లబ్-బాపట్ల

చింతలపూడి, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా

24 వ వార్షికోత్సవము

తేది : 29-06-2023 ఉ. 9.30 గం. లకు

వేదిక : సూర్యకాళి ఫంక్షన్ హాల్, రైల్వే స్టేషన్ ఎదురు, బాపట్ల

సభా అధ్యక్షులు : శ్రీ ఉప్పాల మురళీ గౌడ్ గారు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, PARS

ముఖ్య అతిధులు :
శ్రీ తాటి అర్జునరావు యాదవ్ గారు అడ్వయిజరీ బోర్డు, PARS
శ్రీ బి. వినయ్ కుమార్ గారు రిటైర్డ్ జడ్జి, CWC Legal PARS
శ్రీ జి. ఉమామహేశ్వరరావు గారు అడ్వయిజరీ బోర్డు, PARS
శ్రీ ఆల్మన్‌రాజు శూద్ర గారు ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి.స్టేట్ ప్రెసిడెంట్, CWC మెంబర్, PARS
శ్రీమతి యం. పద్మశర్మ గారు CWC మెంబర్, కంటెంట్ ఓనర్
డా. కందుల చందు యాదవ్ గారు CWC, మెంబర్, PARS
శ్రీ నమ్మి అప్పారావు యాదవ్ గారు స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
డా. పి. పరమశివన్ గారు ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ ఎ. బలరామ్ గారు (వన్నెకుల క్షత్రియ) ఎ.పి. స్టేట్ కోఆర్డినేటర్, PARS
శ్రీ కటికల రవికుమార్ గారు DSP, ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ యం. పిచ్చయ్య గారు రిటైర్డ్ హెడ్మాష్టర్, ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ దాసరి శ్యామ్ లివింగ్‌స్టన్ గారు స్టేట్ రిటైర్డ్ అధ్యాపకుల అధ్యక్షులు, PARS
శ్రీ షంషేర్ సయ్యద్ గారు ఎ.పి. స్టేట్ కోఆర్డినేటర్, PARS
శ్రీ డి. కె. వి. ప్రకాష్ గారు ఎ.పి. స్టేట్ స్పోక్స్ పర్సన్, PARS
శ్రీ కందుల సాంబశివరావు గౌడ్ గారు బి.సి.సంఘ సీనియర్ నాయకులు, గౌడసంఘం గౌరవ అధ్యక్షులు
శ్రీ మేడిబోయిన గంగా యాదవ్ గారు ఎ.పి. నవచైతన్య బి.సి. సంక్షేమసేవాసంఘం వ్యవస్థాపకులు

గౌరవ అతిధులు :
శ్రీ కాగిత శామ్యూల్ గారు M.A., B.Ed. జిల్లా విద్యాశాఖాధికారి, పల్నాడు జిల్లా
శ్రీ పి. వి. జె. రామారావు గారు M.A., B.Ed. జిల్లా విద్యాశాఖాధికారి, బాపట్ల
శ్రీ రామిశెట్టి శ్రీనివాసులు గారు M.A., B.Ed. ఉపవిద్యాధికారి, పర్చూరు డివిజన్
శ్రీ పి.వి. నాగ ఫణీంద్ర కుమార్ గారు వ్యవస్థాపక అధ్యక్షులు, ఎ.పి. కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
శ్రీ రుద్రపాటి శోభాచంద్ గారు M.Sc., B.Ed. మండల విద్యాశాఖాధికారి, పొన్నూరు
శ్రీ దేవరకొండ ప్రసాదరావు గారు M.A., B.Ed. మండల విద్యాశాఖాధికారి-2, బాపట్ల
శ్రీ తాళ్ళూరి రజనీకాంత్ గారు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్నేహా క్లబ్
శ్రీ పి. సుధాకర్ గారు స్నేహా క్లబ్, ప్రెసిడెంట్, పొన్నూరు
శ్రీ సలాలుద్దీన్ గారు మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్
శ్రీమతి గురజాల రమా శ్రీనివాస్ గారు మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్
శ్రీ అమిరిశెట్టి శ్రీధర్ గారు కంటెంట్ ఓనర్, మాస్టర్ కీ టి.వి, తెనాలి
శ్రీ చేజెర్ల సతీష్ గారు PARS మెంబర్
శ్రీ కాండ్రు సురేష్ గారు బడుగు, బలహీనవర్గాల నాయకులు
శ్రీ దేవరపల్లి చెంచుబాబు గారు బి.సి.సంఘం నాయకులు
శ్రీ నందలూరి శ్రావణ్ కుమార్ గారు కరాటే అసోసియేషన్ ఎ.పి. ప్రెసిడెంట్
శ్రీ వీరమల్లు చెన్నారావు గారు కల్లు సొసైటీ ప్రెసిడెంట్
శ్రీ పేర్లి రంజిత్ కుమార్ గారు బడుగు, బలహీనవర్గాల నాయకులు
శ్రీ ఘంటా శంకరరావు గారు రిటైర్డ్ టి.సి. సౌత్‌సెంట్రల్ రైల్వే
శ్రీ గండికోట రాంబాబు గారు బి.సి. బడుగు, బలహీన వర్గాల రాష్ట్ర ఉపాధ్యక్షులు
శ్రీ ఉప్పాల వీరాస్వామి గారు బి.సి. నాయకులు
శ్రీ సూరగాని రాజశేఖర్ గారు
శ్రీ చీమలదిన్నె నారాయణ గారు బి.సి. నాయకులు
శ్రీ వక్కలగడ్డ నాగబాబు గారు
శ్రీ దాసి నాగేశ్వరరావు గారు బడుగు, బలహీన వర్గాల నాయకులు

కార్యక్రమము వివరములు

"పుస్తకము లేక చదువు ఆగకూడదు - సహకరిద్దాం"

ఉ. 9.30 చింతలపూడి, ఆర్.కె. కాంపౌండు లోని కీ.శే.రామకోటి గారి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులర్పించుట.
ఉ. 9.45 చింతలపూడి లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో వందనార్పణలు చేయుట.
ఉ.10.00 బైక్ ర్యాలీతో చింతలపూడి నుండి బాపట్ల లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిఫంక్షను హాలు దగ్గరకు ర్యాలీ చేయుట.
ఉ.11.15 సభాకార్యక్రమము ప్రారంభం.

సన్మాన కార్యక్రమములు :
1) ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమము.
2) విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమము.
3) ప్రతిభా పురస్కారములు (2022-23, డిగ్రీ టాపర్స్).
4) ఉత్తమ తల్లిదండ్రుల పురస్కారము.
5) కష్టపడి పొలములు సంపాదించిన రైతులకు పురస్కారం.
6) మద్యపానము నుండి విముక్తి పొందినవారు.
7) బెస్ట్ సెంటర్ లీడర్స్‌కు పురస్కారం.
8) మన సంస్థద్వారా ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి ఎక్కువ వ్యాపారాభివృద్ధికి తోడ్పడినవారు.
9) నిస్వార్థముగా రాజకీయ సేవ చేసినవారు.
10) స్వచ్ఛందసేవా సంస్థ ద్వారా ప్రజలకు సేవచేసినవారు.
11) పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకముల పంపిణీ.
12) బట్టల పంపిణీ (స్థానికులకు).
13) పాత్రికేయులకు సన్మానము.

ఆహ్వాన కమిటీ :
శ్రీ ఉప్పాల మురళీ గౌడ్ గారు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, PARS
డా. కాగిత వర ప్రసాదరావు గారు రాష్ట్ర క్రీడల విభాగ అధ్యక్షులు, PARS
శ్రీ కాగిత సుందరదాస్ గారు ఎ.పి.స్టేట్ టీచర్స్ వర్కింగ్ ప్రెసిడెంట్, PARS
శ్రీ పఠాన్ రాజేష్ గారు అబ్దుల్ కలాం ఫౌండేషన్-ఛైర్మన్
శ్రీ గురజాల శ్రీనివాస్ గారు స్నేహా టి.వి, మాస్టర్ కీ టి.వి.కంటెంట్ ఓనర్, ఇన్‌ఛార్జి, ఆంధ్రప్రదేశ్
శ్రీ కటికల మోషే గారు PARS మెంబర్
శ్రీ యేపూరి భూపతి రావు గారు అధ్యక్షులు, స్నేహా క్లబ్, కర్లపాలెం, కంటెంట్ ఓనర్
శ్రీ మార్పు ఆనంద్ కుమార్ గారు PARS మెంబర్
శ్రీ ఏకసిరి నరసింహారావు గారు యానాదుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు
శ్రీ చల్లా వెంకటేష్ గారు బి.సి. బడుగు, బలహీన వర్గాల జిల్లా యువజన అధ్యక్షులు
శ్రీ మన్యం నతానియేల్ గారు బడుగు, బలహీన వర్గాల నాయకులు
శ్రీ షేక్ తాజుద్దీన్ గారు మైనార్టీ నాయకులు

పుస్తకములు బహూకరణ : శ్రీ ఆల్మన్ రాజు శూద్ర గారు
ఫ్యామిలీ ప్రొటెక్షన్ సేవా విభాగం, ఎ.పి.స్టేట్ ప్రెసిడెంట్, CWC మెంబర్, PARS
శ్రీ గుమ్మడి మనోరంజన్ గారు CEO, స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్

ఆహ్వానించువారు :
Sn. డా. కటికల శివభాగ్యరావు IRS (VRS)
ఫౌండర్ & ఛైర్మన్, స్నేహా గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్స్, నేషనల్ కన్వీనర్, PARS
Sn. శ్రీ కటికల వెంకటరావు IDAS, కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్, జమ్మూకాశ్మీర్
Sn. శ్రీ కటికల రాంబాబు DEE, పంచాయితీరాజ్ మరియు కుటుంబ సభ్యులు

## అధైర్య పడవద్దు.. కొండంత అండగా ఎమ్మెల్యే, వైసిపి ఇంచార్జి ఉన్నారు: వ్యవసా య సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణా రెడ్డి



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : మల్లె తోటలు తెగుళ్ల వల్ల నాశనం అయిపోతున్నాయని, తెగులు నివారణకు తగిన చర్యలు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేయగా, అధైర్యపడాల్సిన అవసరం లేదు ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ ల దృష్టికి తీసుకువెళ్లి, వ్యవసాయ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తా నని, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కావూరి రమణారెడ్డి రైతులకు భరోసా ఇచ్చా రు. చీరాల మండల పరిధిలోని కావూరి వారి పాలెం పంచాయతీ, పరిసర గ్రామాలలో ఆర్ బి కే అధికారులతో కలిసి మల్లె తోటలను ఛైర్మన్ రమణా రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ, మల్లెపూల సాగులో మండలంలోని కావూరి వారి పాలెం, పరిసర ప్రాంతాలు పేరు పొందాయని, చీరాల నుండి హైదరాబాదు, ఇతర నగరాలకు సైతం,ఇక్కడి నుండే ఎగుమతి చేస్తారని తెలిపారు. మల్లె తోట ల సాగుపై ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయని, కనుమరుగయ్యే దుస్థితి ఏర్పడటం బాధాకరమన్నారు.అటువంటి పరిస్థితి లేకుండా ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జి ల దృష్టికి తీసుకువెళ్లి, సమస్యను పరిష్కరిస్తానన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, వైసీపీ ఇన్చార్జిల ద్వారా, వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి, తెగుళ్ళ నివారణకు ప్రత్యా మ్నాయ చర్యలను, యుద్ధ ప్రాతిపదికన చేపడతామని, మల్లె పూల తోటల రైతుల కు భరోసా కల్పించారు. మల్లె తోటలను పరిశీలించి, రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండల ఛైర్మన్ కావూరి రమణారెడ్డి తో పాటు, ఆర్బీకే అధికారిణి ఎమేలియా, ఆర్ బి కే అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## చీరాల నియోజకవర్గ అభివృద్ధి కి సహకరించాలి: ఎమ్మెల్యే కరణం. బలరామకృష్ణమూర్తి



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : చీరాల నియోజకవర్గ అభివృద్ధి కి, మంత్రులు, జిల్లాపరిషత్ ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకారం అందించాలని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. ప్రకాశం జిల్లా ఒంగోలులో, జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన నిర్వహించబడిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో, చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామ్ మాట్లాడు తూ, నియోజకవర్గంలో చేప డు తున్న అభివృద్ధి పనులపై, భవిష్యత్ కార్యాచరణ పై, వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ప్రకాశం జిల్లా ఇన్చార్జి మంత్రి మేరుగ నాగార్జున, పురపా లక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జడ్పీ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు,దర్శి మాజీ ఎమ్మెల్యే బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు,వివిధ హెూదాలలో ఉ న్న నాయకులు పాల్గొన్నారు.


**దక్షిణ మధ్య రైల్వే**

@SCRailwaysindiaను అనుసరించగలరు. ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై చూడగలరు.

**ఇ-వేలం ప్రకటన నం. BZA--05--2022-23, తేది: 26.06.2023**

PUB/0703

భారత రాష్ట్రపతి తరపున, సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ డివిజన్ వారు డివిజన్‌లో పే అండ్ యూజ్ టాయిలెట్ల కాంట్రాక్టుల కొరకు ఐఆర్ఇపిఎస్ ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్ www.ireps.gov.in ద్వారా ఇ-వేలం కొరకు పద్దెనిమిది సంవత్సరాలు పైబడిన భారతీయులు మరియు కంపెనీలు/సంస్థలు ఆహ్వానించబడుతున్నారు.
సవివరమైన ఇ-వేలం షెడ్యూలు దిగువ ఇవ్వబడినది. వేలంలో ఆఫర్ చేయబడుతున్నట్టి అసెట్స్ వివరాలు ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

| కాంట్రాక్టు రకం | వేలంలో ఆఫర్ చేయబడుతున్నట్టి లాట్ల సంఖ్య | వేలం షెడ్యూలు తేది మరియు తెరచు సమయం |
|---|---|---|
| పే అండ్ యూజ్ టాయిలెట్ల కాంట్రాక్టులు | 11 పే అండ్ యూజ్ టాయిలెట్లు అనగా తెనాలి, గుడివాడ, కాకినాడ రేవు, తుని, సింగరాయకొండ, నిడదవోలు, అన్నవరం, భీమవరం జంక్షన్, గోదా వరి, యలమంచిలి, విజయవాడ పార్శిల్ ఆఫీస్ రైల్వే స్టేషన్ల సమీపాన. | 05.07.2023న 11.గం.కు |

1. ఇ-వేలాలలో పాల్గొనుటకు డిజిటల్ సిగ్నేచర్ పొందుట బిడ్డర్ల బాధ్యతగా ఉంటుంది.
2. బిడ్డరు ఎస్‌బిఐలో కరెంట్ అకౌంట్‌ను కలిగియుండవలెను మరియు ఇది ఐఆర్ఇపిఎస్‌లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌తో అనుసంధానం చేయబడి ఉండవలెను.
3. ఇ-వేలంలో పాల్గొనుటకు వన్ టైమ్ ఆన్‌లైన్ సెల్ఫ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, భారతీయ రైల్వేలలో ఏ డివిజన్‌లో వేలంలోనైనా పాల్గొనుటకు ఎటువంటి భౌగోళిక పరిమితులు లేవు.
4. పైన తెలిపిన ఇ-వేలాల తేదీలపై టైమ్ స్లాట్లు ఐఆర్ఇపిఎస్ అప్లికేషన్ (www.ireps.gov.in) లో ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో లభిస్తాయి. దానిని గమనించి దాని ప్రకారంగా పాల్గొనగలరు.

ఇ-వేలం సమయంలో ఐఆర్ఇపిఎస్‌లో తలెత్తే ఏదేని అంతరాయానికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. ఇ-వేలం విధానాన్ని అర్థం చేసుకొనుటకు మరియు పాల్గొనుటకు ఐఆర్ఇపిఎస్ అప్లికేషన్ (www.ireps.gov.in)లో హోమ్‌పేజ్ లెఫ్ట్ నేవిగేషన్ బార్‌లోని లెర్నర్ సెంటర్ లింక్ ద్వారా యూజర్ మాన్యువల్‌ను చూడవలసిందిగా బిడ్డర్లు సూచించబడుతున్నారు.

A0982 సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ


# అంగరంగ వైభవంగా జగన్నాథ రథయాత్ర



నూజివీడు, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి: అంగరంగ వైభవంగా నూజివీడు పట్టణంలో బుధవారం నాడు జగన్నాథ రథయాత్ర ప్రారంభమయ్యింది. పట్టణ పరిధిలోనిరాజీవ్ సర్కిల్ నుండి సంప్రదాయ బద్ధంగా శ్రీ శ్రీ జగన్నాథ రథయాత్రను ప్రారంభించారు. నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్, మునిసిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ లు కొబ్బరికాయలు కొట్టి రథయాత్ర ను సంప్రదాయ బద్ధంగా ప్రారంభించారు.ఇస్కాన్ సారధ్యంలో ఆగిరిపల్లి మండల పరిధిలోగల అడవినెక్కలం అడ్డరోడ్డులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో రథయాత్రను ఉత్సవం మాదిరిగా కొనసాగిస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి భక్తుల కోలాహలం నడుమ కొనసాగిన రథయాత్ర విజయవంతం చేశారు.ఇస్కాన్ సభ్యులు భక్తి పారవశ్యంతో చేసిన నృత్యాలు భక్తులను అలరించాయి.కొబ్బరికాయలు కొడుతూ, స్వామివారికి హారతులు పట్టిన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిసారి కొనసాగుతున్న రథయాత్రలో వేలాదిగా భక్తులు పాల్గొన్నారు. తొలిసారిగా నూజివీడు పట్టణంలో శ్రీశ్రీ పూరి జగన్నాథ రథయాత్ర కొనసాగడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చి స్వామివారిని దర్శించి, రథయాత్రలో పాల్గొన్నారు. స్వామివారి రథం ఊరేగింపులో రథం లాగేందుకు భక్తులు పోటీ పడడం కనిపించింది. అడుగడుగునా స్వామివారికి హారతులు పడుతూ, ప్రత్యేక పూజలలో పాల్గొన్న భక్తులు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్, చిన్న గాంధీ బొమ్మ సెంటర్, పొట్టి శ్రీరాములు విగ్రహం సెంటర్, పెద్ద గాంధీ బొమ్మ సెంటర్, మైలవరం రోడ్డు, తిరువూరు రోడ్డు, హనుమాన్ జంక్షన్ రోడ్డు వంటి ప్రధాన రహదారులలో స్వామివారి రథం మేళ తాళాలతో ఊరేగిస్తూ, భక్తి పరవశ్యంలో నృత్యాలు చేస్తూ, కోలాటం ఆడడం అందరినీ ఆకట్టుకుంది. నూజివీడు పట్టణ పరిసర ప్రాంతాలలో అడుగడుగునా ఆధ్యాత్మిక చింతన, భక్తి పరవశం తొణికసలాడింది. మొత్తంగా ఆధ్యాత్మిక ప్రపంచంలో ఓ కొత్త అధ్యాయానికి నాంది పలికినట్లుగా పలువురు ఆధ్యాత్మికవేత్తలు వ్యాఖ్యానించారు. శ్రీ పూరి జగన్నాధుని రథయాత్ర తో భక్తకోటికి మోక్షం ప్రాప్తిస్తుందని ఆధ్యాత్మికవేత్తలు పేర్కొన్నారు. శ్రీ జగన్నాథస్వామివారి రథం ఊరేగింపు అనంతరం సంప్రదాయ బద్దంగా ప్రత్యేక హారతులు నిర్వహించారు. పూరీలోని శ్రీ జగన్నాథ స్వామి వారికి ఏర్పాటు చేసిన మాదిరిగా మహా నైవేద్యాన్ని స్వామివారికి అందించారు. అనంతరం భక్తుల సందర్శనార్థం శ్రీ స్వామివారి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించారు. పూజారి కార్యక్రమాలు ముగిసిన అనంతరం భారీగా భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త మూల్పూరి లక్ష్మణస్వామి, పలువురు నేతలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## సెయింట్ఆన్స్ అధ్యాపకురాలికి అత్యుత్తమ అవార్డు

**యన్.పి.టి.ఇ.యల్.యాక్టివ్ యస్.పి.ఒ.సి అవార్డు సాధించిన డాక్టర్ సుకన్య, - అభినందించిన కళాశాల యాజమాన్య ప్రతినిధులు**



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, చీరాల అధ్యాపకురాలు డాక్టర్ డి.వి.యస్. సుకన్య, యస్.పి.టి. ఇ.యల్ వారి యాక్టివ్. యస్.పి.ఒ.సి అవార్డు సాధించినట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణరావు లు సంయుక్తంగా తెలియజేశారు. స్వయం-యన్.పి.టి.ఇ.యల్ మినిస్ట్రీ ఆఫ్ హ్యూమన్ రిసోర్స్ అండ్ డెవలప్మెం ట్, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి, మద్రాసు వారిచే ఆన్ లైన్ సర్టిఫికెషన్ కోర్సులను నిర్వహిస్తుందని, ఇందులో ఇంజినీరింగ్ విద్యా ర్థులు రిజిస్టరై, ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన కోర్సులను అభ్యసించవచ్చునన్నారు. స్వయం-యన్.పి.టి.ఇ.యల్ వారు, జనవరి 2023 నుండి, ఏప్రియల్ 2023 వరకు, నిర్వహించిన పరీక్షలలో, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి నుండి, 302 మంది ఉత్తీర్ణత సాధించి, మెరిట్ సర్టిఫికెట్లు పొందినట్లు, కళాశాల ప్రధానోధ్యాపకులు డాక్టర్ మొయిద వేణుగోపాల రావు తెలిపారు. ఈ పరీక్షలలో ఒకరు గోల్డ్ మెడల్, 5గురు టాపర్స్, 32 మంది సిల్వర్ మెడల్స్, 125 మంది ఎలైట్ మెడల్స్ తో పాటు, 144 మంది సర్టిఫికెట్లు, మొత్తం 302 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, కళాశాల ప్రధా నోధ్యాపకులు తెలియజేశారు. ఈ పరీక్షలలో స్పెషల్ విభాగం లో బి.టెక్ (సి.యస్.ఇ బ్రాంచి ) 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి షేక్ జమీర్ బాషా ( 20ఎఫ్ 01ఇ ఎ ఓ ఎస్ హెచ్ 5) 3కోర్సులలో ( ప్రోగ్రామ్మింగ్ ఇన్ జావా,ఇంట్రడక్షన్ టు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , జాయ్ ఆఫ్ కంప్యూటింగ్ యూజింగ్ పైథాన్) టాపర్ గా నిలిచి యన్.పి.టి.ఇ.యల్ సూపర్ స్టార్ అవార్డును పొందాడని తెలియజేశారు.ఈ పరీక్షలలో ఎక్కువ మార్కులు సాధించిన 55 మంది విద్యార్థులకు, యన్.పి.టి. ఇ.యల్ పరీక్ష ఫీజు, పూర్తి మినహాయింపు సౌకర్యాన్ని కలుగ చేసినట్లు, యన్.పి.టి.ఇ.యల్ (యస్.పి.ఒ.సి)( సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్) డాక్టర్ డి.వి.యన్ సుకన్య తెలిపారు.ఇటీవల ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, చెన్నైలో జరిగిన కార్యక్రమంలో, యన్.పి.టి.ఇ.యల్ వారు కళాశాలను యాక్టివ్ చాప్టర్ గా గుర్తించి, కళాశాల సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ (యస్.పి.ఒ.సి) డాక్టర్ డి.వి.యన్ సుకన్య కి, యాక్టివ్ యస్.పి.ఒ.సి గా అవార్డును ప్రధానం చేశారు.ఈ సందర్భంగా అవార్డు సాధించిన డాక్టర్ సుకన్యను యాజమాన్య ప్రతినిధులు అభినందించా రు. కార్యక్రమంలో ఇ.సి.ఇ విభాగాధిపతి డాక్టర్ కె.జగదీష్ బాబు, వివిధ విభాగ అధ్యాపకులు, విద్యార్థి నీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆద్యంతం ఆసక్తికరంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు



చీరాల, జూన్ 28, ప్రజాపాలన : బాపట్ల జిల్లా విద్యాశాఖ ఆధ్వ ర్యంలో, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే, క్విజ్ ప్రోగ్రాం, జిల్లా స్థాయిలో బాపట్ల పట్ట ణంలోని ఎబియం పాఠశాల లో, నిర్వహించిన క్విజ్ పోటీలు ఆద్యంతం ఆసక్తి కరంగా సాగాయి. ఈ పోటీలకు బాపట్ల జిల్లా లోని 25 మండలాల నుండి, ఆయా మండలాలలో ప్రథమ స్థానంలో, నిలిచిన పాఠశాలలు హాజరయ్యాయి. జిల్లాస్థాయిలో నిర్వహించి న ఈ పోటీలలో కర్లపాలెంమండలం చింతాయపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన వై.సిరి, పి.శైలుశ్రీ ల బృందం ప్రథమ స్థానా న్ని కైవసం చేసుకుని, పదివేలరూపాయల నగదు బహుమతిని గెలుచుకున్నారు. రెండవ స్థానంలో అద్దంకి మండలం, తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్వీ పార్థసాయి,ఏఎస్ఎస్ సూర్యతేజ రు.7,500/- లు గెలుపొందారు. కొరిశ పాడు మండలం, రావి నూతల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన పి.లలిత శ్రీ, జి.హర్షిత బృందం, తృతీయస్థానాన్ని పొంది 5వేల రూపాయల నగదు బహు మతిని కైవసం చేసుకున్నారు. బాపట్ల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ శివ కృష్ణ, అసిస్టెంట్ మేనేజర్ డి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో, జిల్లాస్థాయిలో విజేతలైన విద్యార్థులను, బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారి పి వి జే రామారావు అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల జిల్లా విద్యాశాఖ తరపున, బాపట్ల ఉప విద్యాశాఖ అధికారి జి. వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి ఎండి సాదిక్ పాల్గొన్నారు.

# ముందస్తు సెలక్షన్..

(మొదటి పేజీ తరువాయి)

ఇంకోక వైపు గతంలో మాదిరిగా చివరి నిమిషంలో అభ్యర్థులను ఖరారు చేయకుండా ఈ సారి ముందస్తుగానే ఎంపిక చేయాలని భావిస్తున్నారు. సర్వే రిపోర్టులు , పార్టీ వ్యూహకర్తల నివేదికలను కూలంకుషంగా పరిశీలిస్తూ అభ్యర్థుల వడపోత కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపి సత్తా చాటాలన్న యోచన లో ఆ పార్టీ అధినేత ఉన్నారు.

**దసరాకు అభ్యర్థుల ఎంపిక కొలిక్కి ..**

ఇదిలా ఉంటే అసెంబ్లి ,పార్లమెంటు అభ్యర్థులను దసరా నాటికి దాదాపు ఖరారు చేయాలన న్న నిర్ణయానికి టీడీపీ అధిష్టానం వచ్చింది. ఎన్నికల ప్రధాన మ్యానిఫెస్టోతో పాటు 70 నుంచి 75 మంది అభ్యర్థులను ప్రకటించాలన్న భావనలో ఆ పార్టీ ఉంది.నియోజకవర్గాలలో నేతలు ముందస్తుగానే పని చేస్తే గెలుపు తథ్యమన్న దీమాలో ఉన్న అధినాయకత్వం ఈ క్రమంలోనే అభ్యర్థుల ఎంపికకు కసరత్తు చేస్తోంది. ఈ లోగా కొత్త, పాత నేతల మధ్య సమన్వయం , నియోజకవర్గాల్లో పార్టీ నేతల ఆధిపత్య పోరుకు కళ్ళెంవేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టింది. నేతల మధ్యల అంతరాలను, విభేదాలకు చెక్ పెట్టి తద్వారా పార్టీ బలోపేతమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పొత్తులు ఉన్నా లేకున్నా ఎన్నికల్లో గెలుపు జెండా ఎగురవేసి అధికారం కైవసం చేసుకోవాలని టీడీపీ అధినాయకత్వం భావిస్తోంది. ఆర్థిక, అంగబలం ఉన్న నేతలతో పాటు కొత్త వారికి ఈ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆ పార్టీ భావిస్తోంది.

# చదువుల్లో అంటరానితనాన్ని తుదముట్టించాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుత తరం కంటే వచ్చే తరం బాగుండాలనే ఉద్దేశంతో పనిచేస్తున్నామన్నారు. నాలుగేళ్లలో ఏపీలో విప్లవాత్మక మార్పులు కనిపిస్తున్నాయని సిఎం జగన్ అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అమ్మ ఒడి అమలవుతోందని హర్షాన్ని వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం తీసుకొచ్చా మన్నారు. బడులు ప్రారంభమైన వెంటనే మెరుగైన విద్యాకానుక కిట్లు అందజేస్తు న్నామని తెలిపారు. మూడో తరగతి నుంచే సబ్జెక్ట్ టీచర్ ఉండేలా చర్యలు చేపట్టామన్నా రు. పిల్లలు గ్లోబల్ సిటిజన్స్‌గా తయారుకావాలన్నదే లక్ష్యమని ముఖ్యమంత్రి చెప్పారు.

**అమ్మ ఒడి కింద ఇప్పటి వరకు రూ.26,067.28 కోట్లు అందజేశాం : సిఎం జగన్**

రోజుకో మెనూతో విద్యార్థులకు గోరుముద్ద అందిస్తున్నామని సిఎం అన్నారు. పిల్లలకు తొలిసారిగా బైలింగ్వల్ పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. పిల్లలకు సులువుగా అర్థమయ్యేందుకు డిజిటల్ బోధనను తీసుకొచ్చామని తెలిపారు. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు స్కూళ్ల విద్యార్థులకు అమ్మ ఒడి అందిస్తున్నామన్నారు. అమ్మ ఒడి కింద ఇప్పటి వరకు రూ.26,067.28 కోట్లు అందజేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్రతీ కుటుంబంలోనూ ఒక సత్యనాదెళ్ల వంటి వ్యక్తి రావాలి : సిఎం జగన్**

అంగన్వాడీల్లోనూ సంపూర్ణ పోషణ పథకం అమలు చేస్తున్నామని సిఎం జగన్ చెప్పారు. నాడు-నేడు ద్వారా 45 వేల ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తూ పిల్లలకు ట్యాబ్స్ కూడా అందించామన్నారు. ఆడపిల్లల కోసం స్వేచ్ఛ పథకం అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. విదేశాల్లో పెద్ద చదువుల కోసం విద్యార్థులకు ఎక్కడ సీటు వచ్చినా రూ. కోటి 25 లక్షలు అందజేస్తున్నామని తెలిపారు. వైఎస్సార్ కల్యాణమస్తు, షాదీతోఫా అమలుచేస్తున్నామన్నారు. పెద్ద చదువులు చదివించేందుకు తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండా వంద శాతం పూర్తి ఫీజురియింబర్స్‌మెంట్‌తో జగనన్న విద్యాదీవెన అందిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతీ కుటుంబంలోనూ ఒక సత్యనాదెళ్ల వంటి వ్యక్తి రావాలని ఆశించారు. పెత్తందారులకు అందుబాటులో ఉన్న చదవుల కన్నా గొప్ప చదువులు పేదల పిల్లలకు అందుబాటులోకి వచ్చాయని, చదువుల్లో అంటరానితనాన్ని తుదముట్టించామని సిఎం వైఎస్.జగన్ అన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలి: కృష్ణ జిల్లా కలెక్టర్ రాజబాబు



మచిలీపట్నం, ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బేతు రామ మోహన రావు మరియు కార్యదర్శి కళ్లి పరమశివ లు కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబు ఐ. ఏ. యస్. గారిని మర్యాద పూర్వకంగా మచిలీపట్నం లో కలెక్టర్ కార్యాలయం లో కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహన వినియోగదారుల కు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ పై అవగాహనా కార్యక్రమాలు యన్. జి. ఓ ల ద్వారానే చేయాలి అని కోరారు. ఈ సందర్భంగా యన్. జి. ఓ ప్రతినిధులు మాట్లాడుతూ రాజాబాబు గారు రవాణా శాఖ కమీషనర్ గా పనిచేసిన సమయం లో మాకు ప్రోత్సాహం ఇచ్చారు మేము చేసిన “గుడ్ సమారిటేన్” పై ప్రచారం చేసాము అని రాబోయే రోజుల్లో జిల్లా కలెక్టర్ గారితో మా యన్. జి. ఓ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని బేతు రామమోహనరావు పేర్కొన్నారు

## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి: ఏ ఐ ర్ స్ ఓ



పాణ్యం ప్రజాపాలన ప్రతినిధి : పాములపాడు మండలం వెంపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణం సరైన రహదారి సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎఐఆర్ యస్ ఓ డివిజన్ కార్యదర్శి పిచ్చికే లోకేష్ ఆరోపించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వెంపేట గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చదువుకునేందుకు పాఠశాల ఆవరణంలో సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని పనులను వేగవంతం చేయాలని అధికారులు చెబుతున్నా పనులను మాత్రం నత్తనడకన సాగుతున్నాయి ఇలాంటి అసౌకర్యాల మధ్య విద్యార్థుల చదువులు సాగేది ఎలాగో చెప్పాలని వారు డిమాండ్ చేశారు నంద్యాల జిల్లా లో ఇలాగే చాలా చోట్ల నాడు నేడు పనులు నత్తనడకన సాగుతున్నాయని వెగవంతం చేయ్యాలని సాక్షాత్తు కలెక్టర్ ఆదేశించిన వారి మాటలను బేఖాతరు చేస్తూ న్నారని వారు ఆరోపించారు ఇకనైనా సంబంధిత అధికారులు ఇలాంటి విషయాల్లో జోక్యం చేసుకొని పనులను వేగవంతం చేయాలని ఏ ఐ ర్ స్ ఓ అఖిల భారత విప్లవ విద్యార్థి సంఘం గా డిమాండ్ చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమస్యలపై వినతి పత్రం అందించిన భీమిలి జనసేన నాయకులు



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి 28: భీమిలి జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సందీప్ పంచకర్ల పిలుపుమేరకు ఆనందపురం మండలంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అవసరమైన అన్ని ఆరోగ్య సేవలో అందుబాటులో ఉండాలని జనసేన పార్టీ నాయకులు 14 రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి కానీ అవి పూర్తిగా ప్రజలకు వైద్యరూపంలో అందించడం లేదని వాటిని ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని, పిహెచ్ సి వైద్యాధికారి గంగు నాయుడుకు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా జనసేన నాయకులు విలేకరులతో మాట్లాడుతూ మండలంలో సుమారు 26 పంచాయతీల్లో లక్షకు పైగా జనాభా 18 సచివాలయాలు పరిధిలో ఇన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నా కూడా ప్రజలకు సరైన వైద్యం అందలేదని, అలాగే ఇక్కడ పనిచేస్తున్న ఏఎన్ఎం లకు సరైన త్రాగునీటి వస్త కూడా సరిగ్గా లేదని ప్రస్తుతం పీహెచ్సీలో ఆరుపడకలే ఉండటం చాలా బాధాకరమని దానివల్ల రోగులకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని అందువల్ల ఈ ఆరు పడగలను 30 పడకలుగా ఏర్పాటు చేసి రోగులకు అందుబాటులోకి తేవాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరిపడే అన్ని రకాల మందులు ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత డాక్టర్ తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు శాఖరి శీను బాబు, ఆర్ కృష్ణయ్య, చందర్రావు, మజ్జి శ్రీను, దుక్క వెంకటరావు, తాడివాడ శివకృష్ణ, మీసాల నాగేశ్వరరావు, నాని నర్సింగరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు ఎక్కడ కంస(జగన్) మామ :టిఎన్ఎస్ఎఫ్



యెమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి :విద్యా వ్యవస్థను సర్వ నాశనం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అసమర్థ,అనాలోచిత నిర్ణయాల వల్ల యావత్ ఆంధ్ర ప్రదేశ్ విద్యార్థులందరూ తమ విద్యను కొనసాగించలేక తమ ఫీజులు కట్టుకోలేక ఎన్నో ఇబ్బందులు ఎదురుకుంటున్నారని టిఎన్ఎస్ఎఫ్ అద్యక్షులు మాదిగ నాగరాజు సి.రంజిత్ కుమార్ లు అన్నారు.తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎమ్మిగనూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు గౌ శ్రీ డా.బివి జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు,21వ వార్డు కౌన్సిలర్ విజిఏ దయ సాగర్ గారు ముఖ్య అథితిగ హాజరై కంస మామ ఫీజు ఎక్కడ అనే వాల్ పోస్టర్లను సిద్దార్థ డిగ్రీ కాలేజీ నందు విద్యార్థుల సమక్షంలో వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ-విద్యార్థులు మధ్యలో విద్యకు దూరం అవుతున్నప్పటికీ,ఈ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పేద విద్యార్దుల జీవితాలతో చెలగాటం ఆడుతూ, కాస్తైనా కనికరం లేకుండా చేస్తున్నందున,ఫీజు ఎక్కడ కంస మామ అనే వాల్ పోస్టర్లును టిఎన్ఎస్ఎఫ్ విడుదల చెయ్యడం జరిగింది.జీఓ నెం51 52 ద్వారా ఎయిడెడ్ విద్యా సంస్థలు నిర్వీర్యం చేసేలా జీఓ లు వెనక్కి తీసుకోవాలనీ,జీఓ 71ను రద్దు చేసి పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనీ,పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే అమ్మ ఒడి ద్వారా అర్హులైన ప్రతి ఒక్క విద్యార్థికీ అందించాలని,అలాగే హాస్టల్ లో వసతులు లేక,సొంత భవనాలు లేక ఇబ్బందులు గురవుతున్నారని ఆయన మండి పడ్డారు.అలాగే హాస్టల్ విద్యార్థులకు మేస్ అండ్ కాస్మెటిక్ చార్జెస్ ను వెంటనే ఇవ్వాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు అర్జున్ శశి,భీమా గౌడు,ఉరుకుంద,నరేషు,సోషల్ మీడియా హరి తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టులో మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు

### 10వేల మందితో భారీ ప్రదర్శన

### ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్రప్రధానకార్యదర్శి దుర్గా భవాని



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 15వ రాష్ట్ర మహాసభలు ఆగష్టు మాసంలో నంద్యాలలో నిర్వహించడం జరుగుతుందని, వీటిని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి దుర్గా భవాని పిలుపునిచ్చారు. 10వేల మంది మహిళలతో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. నంద్యాల పట్టణం సీపీఐ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి,జిల్లా ప్రధాన కార్యదర్శి సుగుణమ్మ, అధ్యక్షురాలు నారాయణమ్మ,పట్టణ కార్యదర్శి లక్ష్మీదేవిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాభవాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య 1939లో ఏర్పడిందని, దాదాపు లక్ష మంది సభ్యులతో, 600మంది క్రియాశీలక సభ్యులున్నట్లు ఆమె తెలిపారు. ఆగస్టు మాసంలో మొదటి రోజు ప్రదర్శన,3రోజుల పాటు సమావేశాలు ఉంటాయన్నారు. మహిళా సమాఖ్య పార్టీలకతీతంగా పనిచేస్తుందన్నారు. మహిళలకు విద్యా ఉపాధి, సమాన అవకాశాలు కావాలని పోరాడిన సంఘం, అలాగే హిందూ వారసత్వ చట్టం, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, గృహహింస చట్టం, వరకట్న నిషేధ చట్టం, ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, మహిళలకు కనీస సదుపాయాల కల్పన, క్రష్ సెంటర్ల ఏర్పాటు, మహిళలకు ప్రసూతి సెలవులు, సంఘటిత, అసంఘటిత రంగాల్లో మహిళలకు వసతులు, బాలికల విద్యను ప్రోత్సహించడం,బాలికలకు నిర్బంధ విద్య, మహిళలకు సమాన పనికి సమాన వేతనం, తదితర పోరాటాలు చేసి సాధించుకున్న ఘనత ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్యదన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్యాస్ సిలిండర్ ను 500 రూపాయలకే నిరసనలు చేయడం జరిగిందన్నారు. మహిళా సంక్షేమం, సాధికారికత ధ్యేయంగా రాష్ట్ర మహాసభలు ఉంటాయని, భవిష్యత్తులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో స్వయం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు వేగవంతంగా చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తామన్నారు. పురుషులతో పాటు మహిళలకు సమానంగా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.

## 20 ఏళ్లుగా పేదలు సాగులో ఉన్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోర్డులు తొలగించి సాగుదారులకే పట్టాలు మంజూరు చేయాలి: కర్నాకుల డిమాండ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: తమ సాగులో ఉన్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోర్డులు పెట్టడాన్ని నిరసిస్తూ, సాగులో ఉన్న తమకే పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ జగ్గంపేట తహసిల్దార్ వారికి బుధవారం నాడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకు ల వీరాంజనేయులు మాట్లాడుతూ జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామ పంచాయతి పరిధిలో గల సర్వే నెంబరు 270/2 %ూ% లో గల ఎకారల 10-9 సెంట్ల భూమిని గత రెండు దశాబ్దాలుగా ఎస్సీ ,బీసీ కులాలకు చెందిన నిరుపేదలు గత రెండు దశాబ్దాల క్రితం కొండలు, డొంకలతో పెద్ద, పెద్ద చెట్లతో పడావుగా ఉన్న సీలింగ్ భూమిని సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు చేసి, సాగులోకి తీసుకొచ్చి, జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ క్రమంలో సాగు చేసుకుంటున్న నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని అనేకమార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించిన పాపాన పోలేదన్నారు. సరి కదా గత ప్రభుత్వంలో ఇదే సర్వే నెంబర్లో సుమారు నాలుగు ఎకరాల భూమికి సర్వే నెంబర్లు మార్చివేసి తప్పుడు రికార్డులు సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిందని ఆయన ఆరోపించారు. కాగా మిగిలిన 6 ఎకరాల 37 సెంట్లు కూడా కాజేచేయడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయని అందులో భాగంగానే రెవిన్యూ వారు ఆ భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారని ఆయన విమర్శించారు. హెచ్చరిక బోర్డులను పెట్టడాన్ని వీరాంజనేయులు తీవ్రంగా ఖండించారు. లక్షలాది ఎకరాలు భూములు భూస్వాములు కబంధహస్తాల్లో ఉంచుకుని అక్రమంగా అనుభవిస్తుంటే వారిని వదిలిపెట్టి రెక్కాడితేనే గాని డొక్కాడని నిరుపేదలు సాగు చేసుకుంటున్న సీలింగ్ భూములలో హెచ్చరిక బోర్డులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. లిబడుగు బలహీన వర్గాల అభివృద్ధి ద్యేయంగా అధికారం చేపట్టిన జగనన్న ప్రభుత్వంలో ఇలాంటి సంఘటనలు జరగడం చాలా దారుణం అన్నారు.లి తక్షణమే హెచ్చరిక బోర్డులు తొలగించి, సాగులో ఉన్న నిరుపేదలకు పట్టాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ వారు సానుకూలంగా స్పందించి ఈ భూమిపై విచారణ చేపట్టి తగు న్యాయం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు దేసెట్టి సురేష్ ,గ్రామ నాయకులు చేదులురి లక్ష్మి, కొసన నారాయణమూర్తి, వడ్లమూరి యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన విఆర్వో వైకుంఠరావు



చందర్లపాడు జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: పొలం పాసుపుస్తకాలు మంజూరు విషయంపై ఒక రైతు ద గ్గర గ్రామ విఆర్ఓ వైకుంఠరావు 5000 లంచం డి మాండ్ చేయగా సంబంధిత రైతు ఏసీబీ వాళ్లను ఆ శ్రయించారు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాం డె డ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి: మాజీఎమ్మెల్యేశ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో స్థానిక శకుంతలమ్మ కళాశాల నందు పర్యావ రణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం మరియు భారీ ర్యాలీ కా ర్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్వజన స్నేహ చారిటబు ల్ ట్రస్ట్ బృందం తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీ రాం రాజగోపాల్ రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నా రు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తాతయ్య మాట్లాడు తూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొ క్కలు నాటాలని తెలిపారు. పచ్చని చెట్లు యొక్క ప్రా వీణ్యాన్ని ఆవశ్యకతను వివరించారు. అనంతరం మొక్కను నాటారు. కార్యక్రమంలో పట్టణతెలుగుదే శం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సి లర్ నకిరకంటి వెంకట్, కెసిపి సిమెంట్స్ వైస్ ప్రెసిడెం ట్ మధుసూదన్ రావు, సెయింట్ ఆన్స సంస్థ వారు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి నెట్టెం రఘురాంని మాజీ ఎమ్మెల్యే సౌమ్యని మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ సెల్ అధ్యక్షులు ధిలావర్



నందిగామ జోన్ 28 ప్రజా పాలన ప్రతినిధి మాజీ మం త్రి నెట్టెం రఘురాంని మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్యని నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ దిలావర్, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాజ (వైస్ ప్రె సిడెం ట్, సినిమా హాల్ ఖాజ) మర్యాదపూర్వకంగా కలిశా రుఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూవైయస్ జగన్మోహన్ రెడ్డి మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుకే పరిమితం చే సి మైనారిటీలకు ద్రోహం చేశా డన్నారుఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి రంజాన్ తోఫా,దులహన్ స్కీం,దుకాణ్ మకాన్ స్కీం లను అట కెక్కించారని ఎద్దేవా చేశారుఈ నాలుగేళ్ల కాలంలో మై నారిటీలకు జరిగిన అన్యాయాలను,అక్రమాలను వా రు కోల్పోయిన హక్కులను గ్రామగ్రామానతిరుగుతూ తెలియజేయాలన్నారుతెదేపా భవిష్యత్తు గ్యారెంటీ మేనిఫెస్టోను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా తెలియజేశారు

## స్కూల్ గుర్తింపు రద్దు చేసి మేనేజ్మెంట్ పై కేసులు నమోదు చెయ్యాలి: అనీ డీ స్ ఫ్ విద్యార్థి సంఘాలు




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : డీ స్ ఫ్ అధ్వర్యంలో ఆర్ట్స్ కాలేజ్ లో ప్రెస్ మిట్ డీ స్ ఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు దానాపురం ఉదయ్ మాట్లాడుతూ.... ఆదోని లో అడ్మిషన్లు అడిగితే మీరు మీరు ఫీజ్ కట్టలేరు అని చులకనగా మాట్లాడుతూ మరియు విద్యార్థి సంఘంగా ఫోజులు ఎందుకు ఎక్కువగా తీసుకుంటారు ప్రభుత్వము నిర్ణయి%శీ%చిన ప్రాకారం ఫీజ్ తీసుకోవాలి అని అడిగితే వాళ్ళు మా కులం వాళ్ళ నాకు రాజకీయ నాయకులు తెలుసు అని మాట్లాడుతూ విద్యా హక్కు చట్టనీ ఏమాత్రం లెక్క చేకుండగా వేలకు వేలు ఫీజుల వసూలు చేస్తున్న ఆదోని లో ప్రవేట్ స్కూల్ పై విద్యా అదికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి అది కాకుండా విద్యాసంస్థలు లో క్యాస్ట్ గురించే మాట్లాడరాదు అలాంటిది అడ్మిషన్లు విషయంలో మాట్లాడడం సరైనది కాదు అదే కొనసాగితే త్వరలో ఆ స్కూల్ ముందు ఆందోళనల కార్యక్రమాలు నిర్వహిస్తాము ఈ సమావేశంలో డీ స్ ఫ్ నాయకులు ప్రదీప్ రవి రఘు హరికృష్ణ దివాకర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 29, జూన్ 2023

## మాంద్యానికి మరో సిద్ధాంతం దాసిజం

శక్తికాంతదాస్ నాయకత్వంలోని రిజర్వ్ బ్యాంక్ నుంచి ఈ మధ్య ఒక కొత్త నివేదిక వెలువడింది. ఈ నివేదికను తయారుచేసిన బృందానికి దేబవ్రత పత్ర అనే రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ నాయకత్వం వహించారు. అయితే ఈ పత్రంలోని అభిప్రాయాలు, ఆ రచయితలవి మాత్రమేననీ, రిజర్వ్‌బ్యాంక్‌కు వాటితో సంబంధం లేదనీ ఆర్‌బీఐ వక్కాణించింది. బహుశా, ఆ నివేదికలోని అభిప్రాయాలతో దూరంగా ఉండక తప్పని స్థితి రిజర్వ్ బ్యాంకుది. ఎందుకంటే, ఆర్థికశాస్త్ర రచన, రంగంలో కూడా ప్రస్తుతం ఈ నివేదిక పేర్కొన్న అంశాలు సరికొత్తవి, అసాధారణమైనవి%శా%! ఆర్థిక అంశాల గురించిన ఏ మాత్రం ఇంగితం ఉన్న వారికైనా ఈ పత్రం తాలూకు నిర్ధారణలు ఆశ్చర్యాన్ని, అయోమయాన్ని కలిగిస్తాయి. ఇంతకూ, ఈ నివేదిక తాలూకు ప్రధాన నిర్ధారణ లేదా సూత్రీకరణ ఏమిటి..! అది: దేశంలోని ప్రస్తుత ద్రవ్యోల్బణ స్థితి, వ్యక్తిగత వినియోగాన్ని దెబ్బతీస్తున్నది. దాని ఫలితంగా కార్పొరేట్ల అమ్మకాలు తగ్గుతున్నాయి. దానివల్ల కొత్త పరిశ్రమల స్థాపన దిశగా ప్రైవేటు పెట్టుబడులు ముందుకురావడం లేదు. (అంటే ఇదొక రకమైన మాంద్య స్థితి)! సూత్రీకరణ బాగానే ఉంది. అయితే ఇక్కడ గుడ్డు ముందా? పిల్ల ముందా? అనేదానితో పాటుగా అసలు ద్రవ్యోల్బణం పెరుగుదల గురించిన సంప్రదాయక సిద్ధాంతం ఏం చెప్తున్నది? అనేవి ప్రధాన ప్రశ్నలు.వాస్తవానికి ద్రవ్యోల్బణం లేదా ధరల పెరుగుదల అనేది మార్కెట్‌లో డిమాండ్ పెరుగుదల తాలూకు లేదా డిమాండ్ కంటే సరఫరా తక్కువగా ఉండటం తాలూకు స్థితికి ప్రతిబింబం. ఈ డిమాండ్ పెరుగుదల అనేది ఉదాహరణకు మన దేశంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెరిగిన సందర్భాల్లో గమనించవచ్చు. ఈ సందర్భంలో, వేతనాల పెరుగుదల అనేది మార్కెట్‌లో డబ్బు సరఫరాను అంటే మరో రకంగా కొనుగోలుశక్తిని లేదా డిమాండ్‌ను పెంచుతున్నది. ఫలితంగా, మార్కెట్‌లో ధరల పెరుగుదల కూడా దీన్ని అనుసరించి వస్తుంది. అలాగే, సరఫరాల కొరత ఉన్నప్పుడు కూడా ధరల పెరుగుదల ఉంటుంది. దీనికి కారణం సరఫరాల స్థాయి డిమాండ్ కంటే తక్కువ స్థాయికి దిగజారడం. కానీ నేడు దేశంలో గత అనేక దశాబ్దాలుగా సరఫరాల కొరత తాలూకు స్థితి లేదు. హరిత విప్లవం అనంతర కాలంలో దేశంలో దరిదాపు అన్ని ఆహార పంటలూ సమృద్ధిగా పండుతున్నాయి. వంట నూనెలు, పప్పు ధాన్యాలు వంటి కొన్నిరకాల ఆహార పదార్థాలను మాత్రమే మనం దిగుమతి చేసుకుంటున్నాం. నిజానికి, 1991లోని సంస్కరణలకు ముందుకాలంలో వంట నూనెలలో కూడా మనం చాలా మేరకు సమృద్ధిని సాధించిన స్థితిని చేరుకోగలిగాం. కాబట్టి, నేటి ధరల పెరుగుదల వెనుకన ఉన్నది సరఫరాల కొరత అనేది కాదు. అలాగే, ఆశ్చర్యకరంగా ఈ ధరల పెరుగుదల వెనుక డిమాండ్ పెరుగుదలా లేదు..! మరి వాస్తవ స్థితి ఏమిటి? నేటి వాస్తవ స్థితి 2018 చివరినాటికే 45 ఏండ్ల గరిష్ఠ స్థాయిలో నిరుద్యోగం 7.1 శాతంగా ఉండటం 2018 ఆరంభం నుంచీ మొదలుకొని దేశీయ స్థూల జాతీయోత్పత్తి కొవిడ్ ముందరి త్రైమాసిక కాలం వరకూ నిరవధికంగా పడిపోతూనే ఉండటం నేడు దేశంలో 22 కోట్ల మంది, చదువుకు తగిన ఉద్యోగం లేక, ఎదురుచూపులు చూస్తూ ఉండటం.మరోపక్కన ఐటీరంగం వంటి మంచి వేతనాల రంగంలో కూడా నేడు ఉద్యోగాలపై వేటు పడుతూ ఉండటం అంతర్జాతీయ మాంద్య స్థితి వల్ల దేశీయ ఎగుమతులు రోజురోజుకూ దిగజారుతూ ఉండటం% ఇలా, ఏరకంగా చూసినా దేశంలో నేడు కొవిడ్ ముందరా, అనంతర కాలంలో కూడా ప్రజల ఆర్థిక స్థితిగతులు ఏ మాత్రం బాగాలేవు. అంటే దీనర్థం ప్రజల కొనుగోలు శక్తి దిగజారిపోయి ఉంది. ఫలితంగా మార్కెట్‌లో డిమాండ్ లేదు. మరి ఇటువంటి డిమాండ్ దిగజారిన, మరోరకంగా చెప్పాలంటే ఎంతో కొంత మాంద్య ఆర్థికస్థితిలో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిజానికి, ఈ డిమాండ్ దిగజారిన స్థితిలో ప్రతి ద్రవ్యోల్బణం లేదా ధరల పతనం జరుగుతాయి. అదీ విషయం! మరి, వాస్తవం ఇది. అంటే, నేడు దేశంలో డిమాండ్ దిగజారిపోయి, దానివల్ల మాంద్య స్థితి ఏర్పడింది. అయితే, మన రిజర్వ్‌బ్యాంక్ వారు మాత్రం ఈ మంద గమనానికి ఫలితంగా ప్రైవేట్ పెట్టుబడులు లేకపోవడానికి కారణంగా ద్రవ్యోల్బణ భూతాన్ని చూపిస్తున్నారు. ఇదెలా సాధ్యం? ఆర్థికవ్యవస్థలో కొరతలు లేనప్పుడు ద్రవ్యోల్బణం అనేది వాస్తవానికి ఎంతో కొంత ప్రజల స్థితి బాగుండటాన్ని, డిమాండ్ బాగుండటాన్నే సూచిస్తుంది. 2022 ఫిబ్రవరిలో మొదలైన రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా ధరల పెరుగుదల ఏర్పడిన విషయం నిజమే. అయితే, ఈ ధరల పెరుగుదల ప్రధానంగా గోధుమలు, ముడిచమురు, ఎరువులు వంటి ఉత్పత్తుల విషయంలో కేంద్రీకృతమై ఉంది. కాగా, మన దేశంలో మనం గోధుమల విషయంలో స్వయం సమృద్ధిని కలిగి ఉన్నాం. అదేకాదు, నిజానికి ఈ యుద్ధకాలంలో ప్రపంచంలోని పలు దేశాల్లో గోధుమల కొరతకు పరిష్కారంగా మన దేశం గోధుమలను ఆయా దేశాలకు సరఫరా చేసింది. కాబట్టి, గత ఏడాది కాలంలో దేశీయంగా గోధుమల ధర సుమారు 22 శాతంపైన పెరిగిన కారణం కొరతలు కాదు. కేంద్ర ప్రభుత్వం దేశీయ అవసరాలను కూడా చూసుకోకుండా శృతిమించిన స్థాయిలో విదేశాలకు గోధుమల ఎగుమతిని అనుమతించడం దీనివెనుక ఒక ప్రధాన కారణం. అలాగే, ఇక ముడిచమురు విషయంలో యుద్ధం ఆరంభమైన తొలి దశలో క్రూడాయిల్ ధరలు భారీగా పెరిగినా, మన దేశం మాత్రం రష్యా నుంచి సుమారు 30 శాతం డిస్కౌంట్‌తో చమురును పొందగలిగింది. ఇప్పటికీ, మనకు రష్యా నుంచి అంతర్జాతీయ ధర కంటే తక్కువ స్థాయికే ముడిచమురు లభిస్తున్నది. అంటే, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండి, దాని ప్రభావం వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుందనేదానికి ఆస్కారం లేదు. రష్యా నుంచి చౌకధరకే ముడిచమురు దొరికినా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న ఎక్సయిజ్ సుంకం, సెస్‌లు, సర్‌చార్జీల భారం ఇప్పటికీ భారీగానే ఉండటం, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గకపోవడానికి కారణంగా ఉన్నది. దీని ఫలితంగా రవాణా చార్జీలు, వ్యవసాయంలో ఉత్పత్తి వ్యయాలు తదితరాలు పెరిగిపోయి అది ధరల పెరుగుదలకు కారణమవుతున్నది.అలాగే, గత కొన్నేండ్లుగా మన ప్రభుత్వం పెద్ద స్థాయిలో బియ్యాన్ని కూడా విదేశాల కు ఎగుమతి చేస్తున్నది. ఫలితంగా ఇది దేశీ య ధరల పెరుగుదలకు కారణమైంది. ఇక, తిండి గింజలతో పాటుగా, పాలు, పెరుగు, మజ్జిగ, మాంసం, చేపలు ఇత్యాది ఆహార పదార్థాలపై కూడా ప్రభుత్వం జీఎస్‌టీ విధించడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా ఉన్నది. అలాగే, దేశంలో ప్రజా పంపిణీ వ్యవస్థను ధ్వంసం చేసేయడం వల్ల కూడా మార్కెట్‌లో ప్రైవేటు వ్యాపారుల ఇష్టారాజ్యం సాగుతూ, ధరలు పెరిగిపోతున్నాయి.కొన్నేండ్ల కిందట అమల్లో ఉన్న కనీస నిల్వల చట్టం వంటి దాన్ని రద్దు చేయడం వల్ల కూడా నేడు దేశంలో ధరలు పెరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో, ఒక స్థాయికి మించి నిత్యావసరాలను నిల్వ ఉంచరాదంటూ, ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పుడు కొద్దిమేర ఈ ధరలు తగ్గాయి. కానీ, వాస్తవ ధరల పెరుగుదల విషయంలో పెద్దగా తేడా లేదు.

# పుతిన్‌పై కిరాయి సేన విఫల తిరుగుబాటు - సమాధానం లేని ప్రశ్నలు !

%తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించకపోవటం, వాగర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక

చేసుకున్న రోస్టోవ్ నగరం నుంచి వాగర్ దళం వైదొలిగింది. ప్రిగోజిన్ శుక్రవారం నాడు ఒక ప్రకటన చేస్తూ అవసరం లేకున్నా ఉక్రెయిన్ మీద పుతిన్ పోరుకు దిగాడని, దాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించాడు. తమ దళాల మీద రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఆదేశాల మేరకు రాకెట్లు, హెలికాప్టర్లు, ఫిరంగులతో మిలిటరీ దాడి చేసి రెండువేల మందిని హతమార్చినట్లు ఆరోపించాడు. తమ తిరుగుబాటుకు కారణం ఇదే అని

ముగిసిన తరువాత మాతృదేశాన్ని కాపాడుకొనేందుకు తిరిగి వస్తామని చెప్పాడు. రక్షణ మంత్రి దేశాన్ని, పుతిన్‌ను కూడా తప్పుదారి పట్టించాడన్నాడు. కిరాయి మిలిటరీ ఒక పెద్ద దేశంలో విఫల కుట్రకు పాల్పడటం ఇదే ప్రథమం. ప్రపంచంలో ఇలాంటి సంస్థలు 16 వేల వరకు ఉన్నట్లు అంచనా. వీటిలో ఓడలు, గనులు, చమురు బావుల వంటి వాటికి సాయుధ కాపలాతో పాటు ఎవరు డబ్బులిస్తే వారి




బూర్జువా, వాగర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు ?ఇరవై రెండు సంవత్సరాల పాటు రష్యాలో తిరుగులేని అధినేతగా ఉన్న వ్లదిమిర్ పుతిన్ నాయకత్వానికి తొలిసారిగా వాగర్ కిరాయి సాయుధ మూక రూపంలో విఫల సవాలు ఎదురైంది. ఒక్క తూటా కూడా పేలకుండా తిరుగుబాటు ముగిసినప్పటికీ పుతిన్ బలహీనత వెల్లడైంది. తన లక్ష్యం పుతిన్‌ను అధికారం నుంచి తొలగించటం కాదని, తిరుగుబాటు నేత ఎవగెనీ ప్రిగోజిన్ సోమవారంనాడు ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ఈ ఉదంతానికి సంబంధించి అనేక ప్రశ్నలకు సమాధానం లేదు. దీని గురించి ఊహించిందే అన్నట్లుగా పశ్చిమ దేశాల స్పందన ఉంది. మాస్కోను పట్టుకుంటామంటూ ఉక్రెయిన్ లోని రష్యా ఆధీనంలోని ప్రాంతాల నుంచి బయలు దేరిన ఈ ప్రైవేటు దండు (పిఎంసి) జూన్ 24 శనివారం నాడు ఒక్క తూటాను కూడా పేల్చకుండానే సరిహద్దులోని రష్యా నగరమైన రోస్టోవ్ అన్ డాన్‌లోని మిలిటరీ కేంద్రాన్ని స్వాధీనం చేసుకొన్నది. అక్కడి నుంచి మాస్కో నగరానికి 360 కిలోమీటర్ల దూరంలో ఉండగా (కొన్ని వార్తల ప్రకారం రెండు వందల కిమీ) నాటకీయ పరిణామాల మధ్య తన దళాలు వెనక్కు తిరుగుతున్నట్లు, తిరిగి ఉక్రెయిన్‌లో పోరు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లాలని వాగర్ కంపెనీ అధిపతి ఎవగెనీ ప్రిగోజిన్ ప్రకటించాడు. రష్యా మిత్రదేశమైన బెలారస్ అధినేత అలెగ్జాండర్ లుకషెంకో మధ్యవర్తిత్వంలో కుదిరినట్లు చెబుతున్న రాజీ మేరకు వాగర్ దళం, దాని అధిపతి మీద ఎలాంటి విచారణ ఉండదు. దళాలు తిరిగి ఉక్రెయిన్‌లో ఉన్న ప్రాంతానికి వెళతాయి. అధిపతి ప్రిగోజిన్‌కు బెలారస్ ఆశ్రయం కల్పిస్తుంది. వాగర్ దళాలు తమ వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే అప్పగిస్తే వారి మీద ఎలాంటి విచారణ ఉండదు. తిరుగుబాటులో పాల్గొనని వారిని మిలిటరీ కాంట్రాక్టు దళంలో సర్దుబాటు చేస్తారు. జులై ఒకటవ తేదీలోగా వారు దరఖాస్తు చేసుకోవాలి. రాజీ వార్త వెలువడిన కొద్ది గంటల్లోనే స్వాధీనం

చెప్పాడు. షోయిగుతో భేటీ తరువాత సైనిక దళాల చీఫ్ వాలెరె గెరాసిమోవ్ తమ దండు మీద దాడులకు ఆదేశించినట్లు ఆరోపించాడు. ఈ ఆరోపణను మిలిటరీ తిరస్కరించింది. ఉక్రెయిన్ లోని బఖుమత్ పట్టణాన్ని స్వాధీనం చేసుకోవటంలో వాగర్ దళం కీలకపాత్ర పోషించింది. అంతకు ముందు దేశ పౌరులనుద్దేశించి టీవీలో మాట్లాడిన పుతిన్ తిరుగుబాటును వెన్నుపోటుగా, విద్రోహంగా వర్ణిస్తూ దీనివెనుక ఉన్న వారిని శిక్షించాలని చెప్పాడు. ఈ కారణంగా ఉక్రెయిన్‌పై మిలిటరీ చర్య ఆగదన్నాడు. తిరుగుబాటు ప్రారంభం కాగానే బెలారస్ నేత లుకషెంకో ఒక ప్రకటన చేస్తూ పుతిన్‌కు మద్దతు ప్రకటించాడు. మరో ప్రైవేటు దండు చెచెన్ దళాల నేత కదరివ్ కూడా ఉక్రెయిన్‌లో ఉన్న మూడు వేల మంది తమ వారిని వాగర్ దళం మీద పోరుకు పంపుతున్నట్లు చెప్పాడు. వాగర్ దళాలు వస్తున్న మార్గంలో అనేక చోట్ల తనిఖీ కేంద్రాలు, భారీ ఎత్తున రష్యన్ మిలిటరీ సాయుధ శకటాలను రంగంలోకి దించారు, మాస్కో చుట్టూ భద్రతను పటిష్టం కావించారు. అరవై రెండు సంవత్సరాల ప్రిగోజిన్ ఒక నేరగాడు. పదేళ్ల పాటు జైలులో ఉండి విడుదలైన తరువాత ఆహార సరఫరా కాంట్రాక్టరు అవతారమెత్తాడు. ఆ క్రమంలో పుతిన్ వంట వాడని ఎగతాళి చేసేంతగా దగ్గరయ్యాడు. మిలిటరీ అధికారులతో సంబంధాలు పెట్టుకొని వారి మద్దతుతో జైళ్లలోని నేరగాళ్లు, నిరుద్యోగులను చేరదీసి వాగర్ కంపెనీ పేరుతో కిరాయి సాయుధ దళాన్ని ఏర్పాటు చేశాడు. మిలిటరీ అందచేసిన ఆయుధాలు, నిధులతో లిబియా, సిరియా తదితర దేశాల్లో అమెరికా వినియోగించిన ఐఎస్ కిరాయి మూకలను ఎదుర్కొనేందుకు పని చేశాడు. దాని కొనసాగింపుగానే ఉక్రెయిన్ లోని డాన్‌బాస్ ప్రాంతంలో ఉక్రెయిన్ మిలిటరీతో తలపడి ఆ ప్రాంతాలను పట్టుకోవటంలో, క్రిమియాను స్వాధీనం చేసుకోవటంలో కూడా కీలక పాత్ర పోషించాడు. 2016 ఎన్నికల్లో డోనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా కొంత మందితో కలసి సామాజిక మాధ్యమంలో ప్రచారం చేసినట్లు కూడా వెల్లడైంది. తమ దగ్గర పాతిక వేల మంది ఉన్నట్లు ప్రిగోజిన్ ప్రకటించాడు. మరో పాతిక వేల మంది కలుస్తారని, తిరుగుబాటులో కలసి వచ్చే వారందరినీ కలుపుకుంటామన్నాడు. తాము ఎందుకోసమైతే బయలు దేరామో అది

తరఫున ఇతర దేశాలు మీద యుద్ధాలు చేసేందుకు కూడా జనాలను పంపుతాయి. కొంతమంది వర్ణించినట్లు పురాతన వృత్తులలో రెండవదిగా కిరాయి మిలిటరీ ఉంది. అధికారికంగా లేదా అనధికారికంగా మన దేశంతో సహా దాదాపు అన్ని దేశాలూ పిఎంసిలను కలిగి ఉన్నాయి. వివిధ దాడుల్లో అమెరికా సైనికులు మరణించటంపై తలెత్తిన నిరసన కారణంగా గడచిన మూడు దశాబ్దాలుగా అమెరికా కిరాయి మూకలను రంగంలోకి దించుతోంది. దీంతో సైనికుల మరణాలను తగ్గించుకోవచ్చు, పౌరుల నుంచి నిరసనలు ఉండవు. నిరంతరం మిలిటరీని పోషించాలంటే ఖర్చుకూడా ఎక్కువ. రాబోయే రోజుల్లో అధికారిక మిలిటరీ బదులు ఇలాంటి వారితోనే యుద్ధాలు జరిగే అవకాశాలు లేకపోలేదని నిపుణులు చెబుతున్నారు. 1990 దశకంలో ప్రతి 50 మంది మిలిటరీ సిబ్బందికి ఒకరు కాంట్రాక్టు ప్రైవేటు మిలిటరీ ఉండగా ఇప్పుడు పదికి ఒకరు ఉన్నట్లు అంచనా. ఆయుధాలతో పాటు పిఎంసిల నిర్వహణ పెద్ద లాభసాటి వ్యాపారంగా మారింది.

లాటిన్ అమెరికాలో పోలీసుల కంటే కిరాయి సిబ్బంది ఎక్కువగా ఉన్నారని చెబుతున్నారు. 1990లో అమెరికా త్రివిధ దళాల్లో 21 లక్షల మంది సిబ్బంది ఉండగా ప్రస్తుతం 14 లక్షలకు కుదించారు. ఆఫ్ఘనిస్తాన్‌లో అధికారిక మిలిటరీ కంటే ఇలాంటి కిరాయి దళాలనే అమెరికా ఎక్కువగా దింపింది. అక్కడ అమెరికా 14 లక్షల కోట్ల డాలర్లు ఖర్చు పెట్టగా మూడో వంతు ప్రైవేటు మిలిటరీ కాంట్రాక్టర్లకే వెళ్లింది. 2001లో 140 బిలియన్ డాలర్లు చెల్లించగా 2019 నాటికి 370 బి. డాలర్లకు పెరిగింది. ఇరాక్ మీద దాడి చేసిన అమెరికా, దాని మిత్ర దేశాలు కూడా అదే చేశాయి. కొన్ని కంపెనీలు పిఎంసి కంపెనీల పేరుతో స్టాక్ మార్కెట్లో వాటాలను కూడా అమ్ముతున్నాయి. సిరియా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అమెరికా పిఎంసిలను రంగంలోకి దింపగా వాటిని ఎదుర్కొనేందుకు రష్యా కూడా వాగర్ వంటి కంపెనీలను మోహరించింది. చమురు సంపదలున్న అరేబియా దేశాలు ఇలాంటి వాటిని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాయి. ఎమెన్ వంటి చోట్ల అదే జరిగింది. లాటిన్ అమెరికాలో నిరంకుశ పాలకులు ఇలాంటి దళాలతో

ప్రతిపక్షాల నేతలు, ఇతరుల మీద దాడులు, హతమార్చటం వంటి దారుణాలకు పాల్పడ్డారు. ఇప్పటికీ కొనసాగుతోంది. ఆఫ్రికాలో చాలా దేశాలు వాగర్‌తో కాంట్రాక్టు కుదుర్చుకున్నాయి. ఏ ప్రైవేటు మిలిటరీ చరిత్రను చూసినా వారి వెనుక ప్రస్తుత, రిటైర్డు మిలిటరీ అధికారులు ఉంటారు. వారికి శిక్షణ ఇచ్చేది కూడా వారే. ప్రపంచ మిలిటరీ చరిత్రను చూసినపుడు క్రీస్తుపూర్వం నుంచి తరువాత కూడా కిరాయి సైనికుల ప్రస్తావన, వినియోగం కనిపిస్తుంది. ఆసియా దేశాలపై దండెత్తిన అలెగ్జాండర్ సేనలో ఐదువేల మంది వరకు ఉన్నారని చరిత్రకారులు చెప్పారు. అతన్ని ఎదుర్కొన్న పర్షియా మిలటరీలో పది వేల మంది గ్రీకులు ఉన్నారు. మన దేశంలోని పాలకులు కూడా కొందరు గ్రీకులను తెచ్చుకున్నట్లు వారిని యవనులుగా వర్ణించినట్లు చరిత్రలో ఉంది. రోమ్ పాలకులు తమ సామ్రాజ్యాన్ని కాపాడుకొనేందుకు, దానిపై దాడులు చేసేందుకు ఇతర దేశాలూ కూడా వేలాది మంది కిరాయి బంట్లను సమకూర్చుకున్నాయి. చైనా యుద్ధ ప్రభువులు కూడా ఇరుగుపొరుగు దేశాలకు చెందిన వారిని కిరాయికి తెచ్చుకున్నారు. ఇక వర్తమాన అంశానికి వస్తే వాగర్ కంపెనీ నేత తిరుగుబాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా గూఢచారులు పసిగట్టి జోబైడెన్‌కు సమాచారమందించినట్లు అమెరికా మీడియా పేర్కొన్నది. ఈ సమాచారం పుతిన్‌కు ఎందుకు అందలేదు అన్నది ప్రశ్న. ఒక వేళ తెలిసి ఉంటే తగిన జాగ్రత్తలతో రోస్టోవ్ నగరంలోని మిలిటరీ కేంద్రం వద్ద భద్రతా చర్యలెందుకు తీసుకోలేదు? అనేక ప్రశ్నలకు ప్రస్తుతం సమాధానాలు లేవు. తమకు చెల్లించాల్సిన మొత్తాలకు కోత పెట్టారని విమర్శించినట్లు, దళాన్ని మిలిటరీ ఆధీనంలో ఉంచేందుకు వాగర్ తిరస్కరించినట్లు వార్తలు వచ్చినప్పటికీ జాగ్రత్తలు తీసుకోలేదు. నాటో నేతలతో ప్రిగోజిన్ సంబంధాల్లో ఉన్నట్లు కుట్ర తరువాత కొన్ని సూచనలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌పై అవసరం లేకున్నా దాడికి దిగినట్లు పుతిన్ మీద ఆరోపణే అందుకు నిదర్శనం. మూడు వారాలుగా జరుపుతున్న ఎదురు దాడుల్లో ఉక్రెయిన్ భారీగా నష్టపోతున్నట్లు వార్తలు వస్తున్న తరుణంలో తిరుగుబాటు జరిగింది. తిరుగుబాటు ఆశ్చర్యం కలిగించలేదన్నట్లుగా అమెరికా, పశ్చిమ దేశాల స్పందన ఉంది. బెలారస్ నేత లుకషెంకోతో వాగర్ యజమాని జరిపిన రాజీ చర్చల్లో రష్యా రక్షణ మంత్రి షోయిగు, సైనిక అధికారి వాలెరీ గెరాసిమోవ్‌ను తొలగించేందుకు, వాగర్ దళాన్ని ఆఫ్రికా పంపేందుకు అంగీకరించినట్లు నిర్ధారణ కాని వార్తలు వచ్చాయి. ప్రిగోజిన్‌పై దేశద్రోహ విచారణ కొనసాగుతుందని కూడా సోమవారం నాడు కొన్ని వార్తలు పేర్కొన్నాయి. తిరుగుబాటుకు తగినంత మద్దతు లభించక పోవటం, వాగర్ దళంలోని కొందరు కమాండర్లు కూడా సిద్ధం కాలేదని వార్తలు వచ్చినందున నేత తోక ముడిచినట్లు చెబుతున్నప్పటికీ ఎక్కడా మిలిటరీ ఎందుకు ప్రతిఘటించలేదు, విఫలమైన తరువాత అణచివేయకుండా పుతిన్ రాజీకి ఎందుకు అంగీకరించాడు? ఒకవేళ శిక్షిస్తే ఇతర కిరాయి దళాలు తన పట్టు నుంచి జారతాయని భావించారా? పుతిన్ ఒక బూర్జువా, వాగర్ కంపెనీని పెంచి పోషించటంలో అతగాడేమీ తక్కువ తినలేదు. పశ్చిమ దేశాలు చెబుతున్నట్లు పుతిన్-రక్షణ మంత్రి- మిలిటరీ అధికారుల మధ్య నిజంగానే సంబంధాలు సజావుగా లేవా? 'పుతిన్ మీద కాదు నా తిరుగుబాటు' అని చెబుతున్న ప్రిగోజిన్ ఎవరి మీద కుట్రకు తెర లేపినట్లు? ఏం జరుగుతోంది, ఏం జరగబోతోంది? ప్రస్తుతానికి సశేషమే.

## సమస్యల పరిష్కారానికే.. మీ ఊరొచ్చా: ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 28 ప్రజాపాలన ప్రతినిధి: మం డలంలోని "వెల్లంకి" గ్రామంలో గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారంశాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల బుక్ లెట్ లను ప్రజలకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరుగా మిమ్మల్ని కలుసుకొని, సమస్యలు తెలుసుకొని పరిష్కరించడం కోసమే మీ ఊరొచ్చా. సంక్షేమ పథకాలు ఎలా అందు తున్నాయో తెలుసుకునేందుకు మీ ఇంటికి వచ్చాఏ సమస్య ఉన్న నాతో చెప్పండి అన్నారుమధ్యవర్తులు, దళారులు లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాలు న గదు తమ ఖాతాలలోకే పడుతున్నాయని మహిళలు ప్రభుత్వ పాలన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతిపక్షాలన్నీ ఏకమై జగన్ మోహన్ రెడ్డిని ఓడిం చా లని చూసినా.. ప్రజలంతా ఏకతాటిపై మళ్ళీ సీఎం గా జగన్ ను అధికార పీఠంపై నిలిపేందుకు సిద్ధంగా ఉ న్నారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎం పీపీ కోటేరు లక్ష్మి ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, , కుంపటి శీను పాల్గొన్నారు

## పవన్ ను విమర్శించే స్థాయి ముదునూరికి లేదు: బొమ్మిడి నాయకర్



నరసాపురం, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజుకు లేదని తన స్వలాభం కోసం జిల్లా కేంద్రాన్ని వేరే ప్రాంతానికి తరలించి ఆర్థిక ప్రయోజనం పొందిన ముదునూరి పవన్ కళ్యాణ్ పై కువిమర్శలు మాని ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బొమ్మిడి నాయకర్ సూచించారు. బుధవారం స్థానిక నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రను అడ్డుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ఎన్నో కుట్రలు, కుతంత్రాలు చేశారని ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను, డ్వాక్రా మహిళలను, ప్రజలను వారాహి సభకు హాజరుకాకుండా వాలంటీర్లు, అధికారుల ద్వారా బెదిరింపులకు గురిచేసారని విమర్శించారు. ముదునూరి ఎన్ని కుట్రలు పన్నినా పవన్ కళ్యాణ్ వారాహి సభకు లక్షల సంఖ్యలో ప్రజలు పాల్గొని ఘనవిజయం చేకూర్చారని అన్నారు. ఈ సందర్భంగా వారాహి యాత్ర సభ విజయవంతమయ్యేందుకు సహకరించిన పార్టీ నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలకు, పోలీసు అధికారులకు, ప్రజలకు ప్రతి ఒక్కరికి నాయకర్ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గాన్ని వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి జగన్ ను తీసుకువచ్చి హడావిడి చేసి ముదునూరి నియోజకవర్గ ప్రజలను మోసగించారని ఆ వేలకోట్ల రూపాయల అభివృద్ధి ఎక్కడ అని నాయకర్ ప్రశ్నించారు. పట్టణంలో 70 కోట్ల నిధులతో మంచినీటి పథకం చేపట్టామని గొప్పలు చెప్పారని నేటికీ పట్టణ ప్రజలకు మురుగునీరే దిక్కని ఆయన విమర్శించారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం జిల్లా కేంద్రాన్ని, మెడికల్ కళాశాలను వేరే ప్రాంతాలకు తరలించడంలో సహకరించి ఆర్థికంగా స్థిరపడ్డ ఎమ్మెల్యే ముదునూరికి నీతి నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తున్న తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి, అర్హత లేదని నాయకర్ స్పష్టం చేశారు. వేల కోట్ల అవినీతి, దోపిడీలు, హత్యలు చేసి అధికారంలోకి వచ్చిన జగన్ కు, ప్రజా సమస్యలపై పోరాటం కోసం తన కష్టార్జితాన్ని సైతం ఖర్చు చేస్తూ నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తున్న పవన్ కళ్యాణ్ కు పోలికే లేదని ఎమ్మెల్యే ముదునూరి ఇకనైనా చౌకబారు విమర్శలు మాని నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాలని ఆయన హితవు పలికారు. రానున్న ఎన్నికలలో ముదునూరిని ఇంటికి పంపేందుకు నియోజకవర్గ ప్రజలు సిద్ధంగా ఉన్నారని నాయకర్ అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, జక్కం బాబ్జి, గంటా కృష్ణ, ఆకుల వెంకటస్వామి, పోలిశెట్టి సాంబ, రామవరపు శ్రీరామ్, రామ్ కోటి తదితరులు పాల్గొన్నారు.

## సముద్రాల మధుబాబుకి జన్మదిన వేడుకలలో మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీఅరుణ్ కుమార్



నందిగామ జూన్ 28 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని 5 వ వార్డులో ప్రముఖ వ్యాపారవేత్త -వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సముద్రాల మధుబాబు జ న్మదిన వేడుకలలో శాసనసభ్యులు మొండితోక జగన్ మోహన్ రావు, శాసనమండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని కేక్ కట్ చేయించి, శాలువా తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# విద్యారంగంలో ఆంధ్రప్రదేశ్ ను నెంబర్ 1 స్థానంలో నిలిపిన జగనన్న: మంత్రి జోగి రమేష్



మచిలీపట్నం జూన్ 28: ప్రజాపాలన జగనన్న విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తేవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో జగనన్న అమ్మఒడి నాలుగో విడత కార్యక్రమాన్ని ప్రారంభించి బటన్ నొక్కి నగదు తల్లుల ఖాతాలలో జమ చేశారు. జిల్లాస్థాయి కార్యక్రమం పామర్రు లో ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు ప్రజాప్రతిని ధులతో కలిసి జగనన్న అమ్మఒడి పథకం కింద జిల్లాలో 1,29,533 మంది తల్లులకు రు. 194.30 కోట్ల రూపాయల నమూనా చెక్కును తల్లులకు అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లా డుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో రాష్ట్రంలోని అప్పటి పాఠశాలల పరిస్థితులు విద్యార్థుల పరిస్థితులు చూసి చలించి ముఖ్యమంత్రి కాగానే విద్యా రంగంలో సమూల మార్పులు సంస్కరణలు చేపట్టారన్నారు పిల్లలను బడికి పంపే ప్రతి తల్లి ఖాతాలో అమ్మ ఒడి కింద ఏడాదికి 15000 రూపాయలు జమ చేస్తూ విద్యను పేదలకు చేరువ చేశారని అన్నారు నాడు నేడు క్రింద పాఠశాలల అభివృద్ధి చేపట్టి ప్రైవేట్ కాన్వెంట్ల, కార్పొరేట్ పాఠశాలల్లో ఉండే వసతులన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించారన్నారు. ఉన్నత వర్గాల పిల్లలకు తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడి యం ప్రవేశపెట్టారనీ అన్నారు. అమ్మ ఒడి జగనన్న బడిగా మంత్రి అభివర్ణించారు. మచిలీప ట్నం పోర్టు శరవేగంగా నిర్మాణ పను లు జరుగుతున్నాయని అన్నారు. మచిలీపట్నం విజయవాడ హైవే త్వరలో 6 లైన్ల రహదారిగా అభివృద్ధి కానున్నదని అన్నారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ గతంలో తల్లిదం డ్రులు తమ పిల్లలను కాన్వెంట్లకు పంపేందుకు మొగ్గు చూపేవారని, తమ పిల్లలు ఫలానా కాన్వెంట్లో చదువుతున్నారని ఘనంగా చెప్పుకునేవారని అన్నారు అయితే మన ప్రభుత్వం ప్రైవేటు కాన్వెం ట్లలో కార్పొరేట్ పాఠశాలల్లో ఉండే సౌకర్యాల కంటే మించిన సౌక ర్యాలు ప్రభుత్వ పాఠశాలలో కల్పిం చిందని తద్వారా ప్రభుత్వ పాఠశా లల్లో ప్రవేశాలు గణనీయంగా పెరిగాయని అన్నారు. పాఠశాలలు తెరిచిన రోజునే పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, షూస్, స్కూల్ బ్యాగ్ వంటి జగనన్న కిట్టు విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు ప్రతి పాఠశాలలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేసి డిజిటల్ బోధన అందించడం ద్వారా విద్యా ప్రమాణాలు గణనీయంగా మెరుగై మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించగలుగుతారని అన్నారు. రోజుకో రకమైన పోషకాలతో కూడిన మెనూ విద్యార్థులకు అందించడం ద్వారా వారి మానసిక ఆరోగ్య పరిస్థితులు మెరుగై ఉత్తమ ఫలితాలు వస్తున్నాయన్నారు. పేదరికం నుంచి బయట పడాలంటే విద్య ఏకైక మార్గం అన్నారు పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు చదువు ఒక్కటే మార్గమని భావించి దివంగత వైయస్సార్ ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయగా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమ్మఒడి వంటి పలు పథకాలు విద్యాభివృద్ధికి అమలు చేస్తున్నారని అన్నారు. గ్రామాల్లో నేడు ప్రభుత్వ పాఠశాలలు ఎంతో అభివృద్ధి చెందాయి అన్నారు. అవనిగడ్డ శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు మాట్లాడుతూ పేదల జీవితాలు బాగుపడాలంటే విద్య ఒకటే మార్గం అన్నారుడీఈవో తహెరా సుల్తానా జిల్లాలో అమ్మ ఒడి పథకం అమలు వివరాలు తెలియజేశారుఉప విద్యాశాఖ అధికారి యు వి సుబ్బారావు సభకు స్వాగతం పలికి వందన సమర్పణ గావించారు. రాష్ట్ర ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ తాతినేని పద్మావతి, పామర్రు ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ జడ్పిటిసి కూనపరెడ్డి స్వరూప రాణి, సర్పంచ్ కే కస్తూరి, నియోజకవర్గ పరిధిలో పలువురు స్థానిక ప్రజాప్ర తినిధులు, విద్యార్థులు, ప్రధానో పాధ్యాయులు, పాల్గొన్నారు

## పెరిగిన విద్యుత్ ఛార్జిల మీద అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం విజయవంతం




సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు గారి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళలు జనసైనికులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బొర్రా వెంకట అప్పారావు గారు మాట్లాడుతూ ప్రజలు ఈ ప్రభుత్వంలో అనేక రకాలుగా ఇబ్బంది పడుతూ ఇలాంటి సమయంలో పెరుగుతున్న నిత్యావసర ధరలు ఆకాశం అంటుతున్న సమయంలో బ్రతకటమే కష్టతరహంగా ఉన్న తరుణంలోఈ ప్రభుత్వం ప్రజలని మూలిగే నక్క మీద తాటికాయ పడే విధంగా 8సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం ప్రజల పై పెద్ద పెను భారాన్ని మోపింది రాష్ట్రంలో సహజ సంపదగా సింగరేణి బొగ్గు నిల్వలు అత్యధికంగా ఉన్న ఈ రాష్ట్రంలో కరెంటు కోతలు విధించడం విద్యుత్ చార్జీలు పెంచడం ఏంటి అని ప్రశ్నించారు విదేశాలనుండి బొగ్గు ఎగుమతులకి అనుమతులు తెచ్చుకోవడం ఎందుకు మన రాష్ట్రంలో సహజంగా సంపద అయినటువంటి సింగరేణి బొగ్గు ఉండి కూడా నిధులను దుర్వినియోగం చేస్తూ ప్రజలను ఇబ్బంది గురి చేయటం ఈ ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు విద్యుత్ చార్జీలు కరెంటు కోతలు వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మొండివైఖరి ప్రభుత్వాన్ని ఈ సైకో ప్రభుత్వాన్ని ప్రజలు తగిన బుద్ధి రాబోయే ఎన్నికల్లో ఓటు రూపంలో సమాధానం చెప్పాలని ప్రజలకి పిలుపునిచ్చారు ప్రజాస్వామ్యంలో గెలుపు కోసం అనేక రకాల అబద్ధాలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయని ఈ చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి ఈ ప్రజల యొక్క బాధ గోడు కచ్చితంగా ముఖ్యమంత్రి గారికి తగులుతుందని రాష్ట్ర ప్రజల కన్నీటి బాధ కూడా ఈ రాష్ట్రానికి శ్రేయస్కరం కాదని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఈ ప్రభుత్వాన్ని గద్దె దించటం ఖాయమని సత్తెనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొర్రా వెంకటప్పరావు గారు చెప్పడం జరిగింది ప్రజా సమస్యల తరపున పోరాడుతున్న మా గొంతులను నొక్కి విధంగా పోలీస్ యంత్రాంగం పని తీరును పోలీస్ లు కూడా ప్రభుత్వానికి కొమ్ము కాయటం చాలా సిగ్గుచేటు అని హర్షం వ్యక్తం చేసిన బొర్రా ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జిల్లా కమిటీ సభ్యులు కౌన్సిలర్ మండల ఉపాధ్యక్షులు గ్రామ అధ్యక్షుడు గ్రామ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున జనసైనికులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అంతర్ జిల్లా బాస్కెట్‌బాల్ ఛాంపియన్‌గా స్టేడియం క్రీడాకారులు - స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి



గుడివాడ : ఇటివల గుంటూరు జిల్లాలో జరిగిన 1వ రాష్ట్ర అంతర్ జిల్లాల బాలుర బాస్కెట్‌బాల్ పోటిలలో స్టేడియం చెందిన క్రీడాకారులు పాల్గొని విజయం సాధించడం అభినందనీయమాని ఎన్‌టిఆర్ కమిటి ఉపాధ్యక్షుడు పాలేటి చంటి, సంయుక్తా కార్యదర్శి పర్వతనేని ఆనంద్‌లు అన్నారు. బుధవారం స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో బాస్కెట్‌బాల్ పోటీలలో విజయం సాందించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బొగ్గవరపు తిరపతయ్య, రాజీవ్‌కమార్‌జీవావత్, దొప్పలపూడి రవికుమార్, చింతా రఘుబాబు, కోచ్ మల్లిఖార్జునరావు, మేనేజర్ సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

## చౌటపల్లి తాగునీటి పైపులైన్ శంకుస్థాపన చేసిన వైసీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి



గుడివాడ : గుడివాడ రూరల్ మండలం చౌటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 61.52 లక్షల అంచనా వ్యయంతో పైపులైన్లు నిర్మాణానికి వైసీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ ప్రారంభించారు. బుధవారం రూరల్ మండలంలోని చౌటపల్లిలోని పాత హరిజనవాడ, కొత్త హరిజనవాడ ప్రాంతాలలో నూతనంగా జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా పిడ్లబూఎస్ స్కీం ద్వార పైప్ లైన్‌నుల పనులకు ఎంపీపీ గద్దె పుష్పరాణితో కలసి వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశి భూషణ్ పారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడంతో పాటు ప్రజల అభ్యున్నతికి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(నాని) ప్రజలు మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, ఆర్డ్లబూఎస్ ఏఇ అట్లూరి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ బట్టు నాగమల్లీశ్వరి, సర్పంచ్ వెలగలేటి రమ్య, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్న హౌసింగ్ పనులను పరిశీలించిన జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యనారాయణ



గుడివాడ : రూరల్ మండలంలోని మల్లయ్యపాలెం జగనన్న హౌసింగ్ లే-ఔట్ లను కృష్ణాజిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ గొర్జి సూర్యనారాయణ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన 5.00 లక్షల ఇళ్ల నిర్మాణాలు టార్గెట్ పూర్తి చేసే విధంగా ఇప్పటికే రూఫ్ లెవెల్ వేసిన లబ్ధిదారులు త్వరితగతిన సెంట్రింగ్ పెట్టి స్లాబ్ వేసేవిధంగా అధికారులను చర్యలు తీసుకోవలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రామోజీనాయక్, హౌసింగ్ అర్బన్ ఎఇ సుబ్బారావు, బ్లాక్ ఇన్‌చార్జిలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె.టి లో ప్రజల తాగునీటికష్టాలు తీరుస్తున్న "నల్లపాటి సుజల రథం".

**పేదవానికి మంచినీటి సౌకర్యం కల్పిస్తున్న నల్లపాటి రాముకి రుణపడి ఉంటామంటున్నా కాలనీ వాసులు.**

**నల్లపాటి సుజల రథం తో ప్రతిరోజు శివారు కాలనీలకు మంచినీటి ని అందిస్తున్న నల్లపాటి రాము**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28.( ప్రజాపాలన ప్రతినిధి)నరసరావుపేట పట్టణంలోని ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలను దీర్ఘకాలికంగా వేధిస్తున్న మంచినీటి సమస్యకు పరిష్కారం చూపుతూ.. చంద్ర %డ% ప్రమీల నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నల్లపాటి సుజల రథం" వాటర్ ట్యాంకర్లను ఫౌండేషన్ సహ వ్యవస్థాపకులు నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) మంచినీటిని అందిస్తున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ.. నరసరావుపేట పట్టణ ముఖద్వారానికి అతి సమీపంలో ఉన్న ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలు ఏళ్ల తరబడి మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పాలకులకు, అధికారులకు ఎన్నిసార్లు స్థానికులు అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేకపోయిందని, ఏదో తూతూ మంత్రంగా పది రోజులకో వాటర్ ట్యాంకర్ పంపి చేతులు దులుపుకుంటున్నారని మండిపడ్డారు. మంచినీటి సమస్యను స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి "నల్లపాటి సుజల రథం" అనే రెండు వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా ప్రతిరోజూ ఎస్.ఆర్.కె.టి కాలనీలో ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.

# విద్యుత్ రంగంలో వేతనసవరణ అంశం లో మంత్రి మాట దక్కేనా.. ?

## వేతన సవరణ కోసం ఎదురు చూస్తున్న చిన్న ఉద్యోగులు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28 (ప్రజా పాలన ప్రతినిధి):విద్యుత్ ఉద్యోగుల కు వేతన సవరణ చేయవలసిన గడువు 1-4-2022. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి అధ్యక్షతన వారం రోజుల క్రితమే రాష్ట్ర సచివాలయం లో మరొక మంత్రి కారుమూరి నాగేశ్వరావు సమక్షంలో వారం రోజులలోపే ఈ సమస్య కి పరిష్కారం చేస్తా ను అని అన్ని కార్మిక సంఘాల కి మాట ఇచ్చారు. అధికారులు "మంత్రి మాట నీటి మూట " అనే చందం గా వ్యవహరిస్తున్నారు. ఐతే రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యుత్ రంగ సంస్థ లో పనిచేసే ఉద్యోగులకి సంబందించిన వేతనాలపై వన్ మాన్ కమిటీ పేరుతో విశ్రాంత ఐ. ఎ. యస్ అధికారి మన్మోహన్ సింగ్ ని నియమించి ఆ కమిటీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారం గానే వేతన సవరణ ఉంటుంది అని దానికి సంబందించిన అంశాలతో కూడిన సమావేశం ఉద్యోగ సంఘాల తో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరిగింది. తదుపరి అన్ని యూనియన్లు వైస్సార్సీపీ విద్యుత్ కార్మిక విభాగం,తెలుగునాడు కార్మిక సంఘం, ఇరవై ఐదు అసోసియేషన్ లు రెండు అతి పెద్ద యూనియన్ లు కలిగిన విద్యుత్ జాయింట్ యాక్షన్ కమిటీ తో ఒక సమావేశం జరిగింది.ఐతే ఈ సమావేశాలు అన్ని కూడా మొక్కుబడి సమావేశాలు గా ఉన్నాయి అని క్రింది స్థాయి ఉద్యోగులు పేర్కొంటూ న్నారు.ఒక వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు తీర్చుతూ వారిచేత పాలాభి షేకాలు చేపించు కుటుంటుంటే,కీలకమైన విద్యుత్ ఉద్యోగుల వేతన సవరణ అంశం పై ఎటువంటి పురోగతి లేదు.ముఖ్యంగా సగటు విద్యుత్ వాడకం దారునికి ఎప్పుడూ అందుబాటులో ఉండే క్రింది స్థాయి ఉద్యోగులు ఐన లైన్ మెన్, హెల్పర్, జూనియర్ అసిస్టెంట్, సీనియర్ అసిస్టెంట్ స్థాయి వారు వేతన సవరణ అంశం త్వరగా జరగాలి అని కోరుకుంటూ ఉ న్నారు.వేతన సవరణ అంశం పొడిగింపు అనేది డిస్కమ్ లపై భవిష్యత్ లో భారం గా ఉంటుంది అని, ఈ అంశానికి ఎంత త్వరగా ముగింపు పలికితే అంత మంచిది అని లేకపోతే వేతన సవరణ బకాయిలు అనేది విడతల వారీగా ఉంటుంది అని నిపుణులు పేర్కొటున్నారు.

ఇవ్పటి కే వేతన సవరణ అనేది ఒక సంవత్సరకాలం లేటు ఐనది అని త్వరగా ఈ అంశానికి ముగింపు పలకాలి అని, విద్యుత్ మంత్రి ఇచ్చిన మాట కి అధికారులు విలువ నిచ్చి సత్వరమే వేతన సవరణ చేయండి అని ముఖ్యం గా చిన్న చిన్న ఉద్యోగులు కోరుకుంటూ న్నారు.

## ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాల అధ్యాపకుడు రామారావు కు డాక్టరేట్.



పల్నాడు జిల్లా. నరసరవుపేట రూరల్ జూన్ 28 ( ప్రజా పాలన ప్రతినిధి )స్థానిక కేసనపల్లి లో గల ఎం ఏ ఎం ఫార్మసీ కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్న బండ్లమూరి రామారావు.. ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలో వినాయక మిషన్స్ రీసెర్చ్ ఫౌండేషన్ విశ్వవిద్యాలయం, సేలం, తమిళనాడు నుంచి డాక్టరేట్ పొందినట్లు కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ ఎం ఆర్ శేషగిరిరావు తెలియజేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రసాదరావు మాట్లాడుతూ ఈ డాక్టరేట్ "%ఎూజ% మరియు %ూజ-మీూ/మీూ% పద్ధతులను ఉపయోగించడం ద్వారా ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్‌లలో బహుళ సమ్మేళనాల విశ్లేషణాత్మక అభివృద్ధి మరియు ధృవీకరణ " అనే అంశంపై జరిగిన పరిశోధనకు గాను లభించింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది రామారావు కు అభినందనలు తెలిపారు.

# ఘనంగా నరసరావుపేట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రి పివి నరసింహారావు జయంతి వేడుకలు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28 (ప్రజా పాలన ప్రతినిధి): నరసరావుపేట పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు జి.అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో మాజీ ప్రధాని , బహుభాషా కోవిదులు, పి.వి. నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భముగా అలెగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ, పాములపర్తి వెంకట నరసింహారావుబహుభాషావేత్త, రచయిత, భారత దేశ 10 వ ప్రధాన మంత్రిపాములవర్తి వేంకట నరసింహారావు జూన్ 28, 1921 న కరీంనగర్ జిల్లా లో జన్మించారు.వారు ఒక న్యాయవాది, భారతదేశానికి తొమ్మిదవ ప్రధానమంత్రిగా 1991 నుంచి 1996 దాకా పనిచేశాడు. ఈయన బహుభాషావేత్త, రచయిత కూడా. ఈ పదవిని అధిష్టించిన మొదటి దక్షిణ భారతీయుడు ఒకే ఒక్క తెలుగువాడు. భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మకమైన సంస్కరణలకు బీజంవేసి, కుంటుతున్న వ్యవస్థను తిరిగి పట్టాలెక్కించిన ఘనతను సొంతం చేసుకున్న వ్యక్తి.1957 లో శాసనసభ్యుడిగా రాజకీయజీవితం ఆరంభించిన పి.వి రాష్ట్రమంత్రిగా, ముఖ్యమంత్రి గానే కాకుండా కేంద్ర రాజకీయాలలో కూడా ప్రవేశించి ప్రధానమంత్రి పదవిని చేపట్టాడు. కాంగ్రెస్ నేతృత్వంలో తగిన సంఖ్యాబలం లేని మైనారిటీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పాటు నడిపించడం ఆయన ఘనకార్యం ,పి. వి. నరసింహారావుభారతదేశపు 9వ ప్రధానమంత్రి గా 21 జూన్ 1991 - 16 మే1996 పని చేసినారు, వారు తన రాజకీయ చాతుర్యముతో అనేక సమస్యలను పరిష్కారం చేసిన గొప్ప వ్యక్తి నాటి ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ సహకారముతో దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి బయటకు తెచ్చి దేశానికి ప్రపంచమలో గుర్తింపు తెచ్చిన మహానుభావుడు, కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ వారిని స్ఫూర్తి గా తీసుకొని పార్టీని ముందుకి తీసుకెళ్లాలని కోరినారుఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్.ఎం.భాష,సీదా కృష్ణ, జాన్ కాల్విన్,జిల్లా బిసి సెల్ పూర్ణచంద్రరావు, సవాని కాశీ,స్వర్ణ శ్రీను,కొండలు,రమేష్,దేవానంద్,అనిల్, నాదెండ్ల మండల నాయకులు దార్ల రాజు,అల్లం సుబ్బారావు, భిక్షాలు,జిలానీ,అనిల్,కిరణ్,ప్రేమ్,సత్యం, తదితరలు పాల్గొన్నారు.

## కురుపాం, పార్వతీపురం మన్యం జిల్లాలో "జగనన్న అమ్మ ఒడి" కార్యక్రమానికి ప్రారంభించిన సీఎం జగన్






పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి): నేడు కురుపాంలో జరుగుతున్న "జగనన్న అమ్మ ఒడి" బహిరంగ సభలో సీఎం జగన్ గారు, వర్చువల్ ద్వారా ఈ కార్యక్రమానికి నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి , పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ , జిల్లా విద్యా శాఖ ఉన్నత అధికారులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు.నేడు నాలుగో ఏడాదీ "జగనన్న అమ్మ ఒడి" 1వ తరగతి నుంచి ఇంటర్ దాకా 83,15,341 మందికి లబ్ధి...42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ.6,393 కోట్లు జమ. తాజాగా అందించే మొత్తంతో కలిపితే అమ్మఒడితో ఇప్పటి వరకు రూ.26,067 కోట్ల మేర లబ్ధి..నాలుగేళ్లలో విద్యా రంగంపై రూ.66,722 కోట్లు వెచ్చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ ఉన్నత అధికారులు మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపిపి గారు తదితరులు పాల్గొన్నారు.

## అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా నేత్ర వైద్య శిబిరం



నూజివీడు, ప్రజాపాలన ప్రతినిధి: అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని మండల పరిషత్ ఫౌండేషన్ ప్లస్ స్కూల్ (ఎలిమెంటరీ స్కూల్) ఆవరణంలో ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు అట్లూరి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి వెంకట రవీంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు అట్లూరి వెంకట రవీంద్ర మాట్లాడుతూ తన సోదరుడు అట్లూరి నరేంద్ర 53వ జయంతిని పురస్కరించుకొని నూజివీడు అమెరికన్ హాస్పిటల్ వైద్యులచే ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భౌతికంగా తన సోదరుడు నరేంద్ర లేకపోయినప్పటికీ, తాము చేసే సేవా కార్యక్రమాలలో చిరంజీవిగా ఎల్లకాలం జీవించే ఉంటారని వివరించారు. రాజకీయాలకు అతీతంగా తన సోదరుడు నరేంద్ర చేసిన సేవలు ఎప్పటికీ మరువలేనివని, వాటిని కొనసాగించే మార్గంలోనే సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లుగా తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు అందించడం ద్వారా, అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించటం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో 375 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 107 మందికి కళ్ళజోళ్ళు, 75 మందికి ఆపరేషన్లకు డాక్టర్లు సిఫార్స్ చేశారు. వారందరికి ట్రస్ట్ తరుపున ఉచితంగా మందులు, కళ్ళజోళ్లు పంపిణీ చేయడమే కాకుండా ఉచితంగా 75 మందికి ఆపరేషన్లు చేయిస్తున్నట్లు రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటాస్ యూనిట్ సిఈఓ, ప్రెసిడెంట్, ఆప్తమాలజిస్టు డా.జెమృధ్ షాహిన్, జిఎంహెచ్ హాస్పిటల్ కంటి పరీక్ష వైధ్యులు ప్రభు దత్తం, కాకోలి ఏలియా, మాజీ సర్పంచ్ కిశోర్, వెంకటేశ్వరరావు, గోగినేని మదు, శివ, నాగరాజు, రాజబాబు, శివాజీ, కాంతరావు, ట్రస్ట్ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆధీనంలోకి టేలర్ ఉన్నత పాఠశాల




నరసాపురం, జూన్ 28 (ప్రజాపాలన ప్రతినిధి) :శతాబ్దిన్నరకు పైగా చరిత్ర కలిగి ఎందరో మహామహులకు విద్యను అందించిన పట్టణంలోని టేలర్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించినట్లు పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పోతుల జగన్మోహన్ రావు తెలిపారు. బుధవారం స్థానిక టేలర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోతుల జగన్మోహన్ రావు మాట్లాడుతూ బ్రిటిష్ పరిపాలనలో పట్టణంలో 1852లో ప్రారంభించబడి ఎందరో మేధావులను, చరిత్రకారులను దేశానికి అందించి కీర్తి ప్రతిష్టలు కలిగిన టేలర్ ఉన్నత పాఠశాలను నిర్వహణ భారం కారణంగా నేటి నుండి ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని తెలిపారు. తాను 1998లో పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటుగా ఎన్నిక కాబడి నేటికీ 25 సంవత్సరాలుగా పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించానని తన హయాంలో టేలర్ ఉన్నత పాఠశాలకు, బ్రాంచ్ హై స్కూలుకు నూతన భవనాలను నిర్మించామని పాఠశాలకు చెందిన స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి ఆదాయ వనరులు పెంచామని ఆయన తెలిపారు. గత కొంతకాలంగా ప్రైవేట్ విద్యా సంస్థలు, తెలుగు మీడియంలో విద్యాబోధన కారణంగా పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వచ్చిందని పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం బోధన కొరకు గత రెండేళ్లుగా తాను విశేషంగా కృషి చేసినా అది ఫలించలేదని తప్పనిసరి పరిస్థితులలో పాఠశాల ఎగ్జిక్యూటివ్ బాడీ కమిటీ తీర్మానం మేరకు పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. తన హయాంలో పాఠశాల అభివృద్ధికి పలువురు పూర్వ విద్యార్థులు, కాకినాడకు చెందిన కిట్స్ సంస్థ ఆర్థికంగా ఎంతగానో సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. పాఠశాలకు సుమారు 150 కోట్ల రూపాయల విలువైన భవనాలు, భూములు, పంట పొలాలు ఉన్నాయని పాఠశాలతో పాటు ఆస్తులను కూడా ప్రభుత్వానికి అప్పగించడం జరిగిందని టేలర్ ఉన్నత పాఠశాలను నియోజకవర్గంలోనే మోడల్ స్కూలుగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఇంగ్లీషు మీడియంలో విద్యా బోధనను అందిస్తామని జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్లు తమకు ఇచ్చిన హామీ మేరకు పాఠశాలను ప్రభుత్వానికి అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంటుగా గత 25 సంవత్సరాలుగా పనిచేసిన తనకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పాఠశాల అధ్యాపకులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న బిజెపి నాయకులు

పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28 ( ప్రజా పాలన ప్రతినిధి) :నరసరావుపేట పట్టణంలో గౌరవ ప్రధాని నరేంద్రమోదీ 9 సం. ల



సేవ,సుపరిపాలన, పేదల సంక్షేమం కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి స్థానిక శివుని బొమ్మ సెంటర్లలో ని మెయిన్ రోడ్ లో ఉన్న వ్యాపార వర్గాల వారిని కలసి మహాజన్ సంపర్క్ అభియాన్ నిర్వహించటం జరిగింది.బిజెపి నాయకులు ప్రతి షాపునకు వెళ్లి మోదీ 9సం. ల పాలనపై ముద్రించిన కరపత్రాలను అందించి పేదల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించి,సరళీకృత వ్యాపార లావాదేవీలు ఈ ప్రభుత్వం లో ఏ విధంగా మెరుగయ్యినాయో వారికి వివరించి ప్రతి షాపునకు స్టిక్కర్ లు అంటి%శీ%చి మోడీ పాలనకు మద్దతుగా వారిచే 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ పల్నాడు జిల్లా ఇంచార్జ్ గాజుల వెంకయ్య నాయుడు,పార్లమెంట్ కన్వీనర్ పుణుగుళ్ల రవిశంకర్, బిజెపి నరసరావుపేట అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ,%ూజ% మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇత్తడి కిరణ్, పట్టణ అధ్యక్షుడు వీరమళ్ల వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి కాకుమాను వెంకట కోటేశ్వరరావు, దేవిశెట్టి శ్రీనివాస గుప్త, పట్టణ ఉపాధ్యక్షుడు తవ్వా మల్లికార్జున్,మైనార్టీ నాయకుడు షేక్ హసన్, పట్టణ కోశాధికారి కోట వెంకట కేశవ సత్యనారాయణ,కార్యదర్శి శ్రీ మోటపోతుల పెద్ద బాబు పట్టణ కార్యదర్శి పెనుగొండ హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టుల ఏర్పాటు



మచిలీపట్నం జూన్ 28: ప్రజాపాలన :రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకొని గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారి ఆదేశాల మేరకు గోవుల అక్రమ రవాణా మరియు గోవధ నివారణ చర్యలో భాగంగా కృష్ణా జిల్లా ఎస్పీ పి.జాషువా ఐపీఎస్ ని జిల్లా నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం గోవుల అక్రమ రవాణా నివారణ చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా స్పెషల్ టీం ను ఏర్పాటు చేసి కబేళాలు మరియు గోవదకు ఆస్కారం ఉన్న ఇతర ప్రాంతాలలో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా హైకోర్టు వారి ఉత్తర్వులను ఉల్లంఘించిన యెడల అట్టి వారిపై ఆంధ్రప్రదేశ్ గోవధ నిర్మూలన %ం% జంతుసంరక్షణ చట్టం- 1977, జంతు రవాణా నిబంధల చట్టం - 1978, జంతు రవాణా (సవరణ) నిబంధనలు-2001 %ం% జంతువధశాలలు నిబంధనలు - 2001 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. అదేవిధంగా గోవుల అక్రమ రవాణా మరియు గోవధకు సంబంధించిన సమాచారం తెలిసిన యెడల వెంటనే డయల్-100 కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలియజేశారు.

## పోరాట సింహం నేడే విడుదల



శ్రీకాళహస్తి జనసేన పార్టీ అభ్యర్థి కోటా వినీత భర్త కోట చంద్రబాబు చిందేపల్లి పలు గ్రామాల ప్రజల రవాణా సౌకర్యార్థం కోసం రోడ్డుపై బైఠాయించి, నిరాహార దీక్ష గతంలో చేపట్టారు. అందుకు కారణంగా చంద్రబాబును 14 రోజులు శ్రీకాళహస్తి సబ్ జైలుకు రిమాండ్ కు పంపగా రేపు ఉదయం 9 గంటలకు శ్రీకాళహస్తి సబ్ జైలు నుంచి విడుదలవుతారు. ఈ సందర్భంగా భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారని కోట వినీత తెలియజేశారు. కావున జనసేన పార్టీ నాయకులు ,కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

## వీఆర్ఏల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ అధికారులు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : ఆంధ్ర ప్రదేశ్ రెవెన్యూ జేఏసీ చైర్మన్ దివాకర్ వీఆర్ఏల సమస్యలను పూర్తిగా ప్రభుత్వానికి వివరించగా సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ అధికారులు ఈరోజు చర్చలకు ఆహ్వానించటం జరిగింది .ఈ సందర్భంగా విజయవాడ సి సి ఎల్ ఎ ఆఫీసు కార్యాలయము నందు రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శుల సమక్షంలో వీఆర్ఏల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వము చర్చలకు పిలవడం జరిగినది. ఈ సమావేశంలో వీఆర్ఏల సమస్యలపై (ఏపీ రెవెన్యూ జేఏసీ)ఎపి విఆర్ఎ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం ప్రధాన కార్యదర్శి సత్య రాజు మన అసోసియేషన్ ద్వారా మన విఆర్ఎ ల సమస్యలను వివరించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.విఆర్ఏ ల సమస్యలపై సుదీర్ఘంగా రెండు గంటలపాటు సమావేశంలో చర్చించడం జరిగింది.ఇందుకు సానుకూలంగా సీసీఎల్ఏ అధికారి ఇంతియాజ్ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలోనే పరిష్కరించబడతాయని హామీ ఇవ్వడం జరిగింది.ఇందు విషయమై వీఆర్ఏ ల సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఇంతియాజ్ కి అక్కడ ఉన్న అధికారులకు మన రాష్ట్ర విఆర్ఎల అందరి తరపున మన రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం గారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు సీసీఎల్ఏ ఉన్నతాధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడమైనది.రాష్ట్ర అధ్యక్షులు ధైర్యం మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల్లోకి వెళ్లండి... ప్రతి ఓటరును కలవండి: క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో "పులివర్తి సుధారెడ్డి



తిరుపతి జిల్లా, చంద్రగిరి, ప్రజాపాల న్యూస్: ప్రజల్లోకి వెళ్ళి ప్రతి ఓటరును కలిసి టీడీపీ చేసిన ప్రగతిని వివరించాలని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు పిలుపునిచ్చారు. బుధవారం చంద్రగిరి పంచాయితీ, కొత్తపేట, దాసరివీధిలో క్లస్టర్ ఇన్‌చార్జులు, బూత్ కన్వీనర్లతో "పులివర్తి సుధారెడ్డి" గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓటరు వెరిఫికేషన్ అత్యంత కీలకమని సూచించారు. ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగించాలన్నారు. ఎక్కడ ఎలాంటి అనుమానాలు ఉన్నా వెంటనే పార్టీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అలాగే రాబోయే ఎన్నికలలో పులివర్తి నాని గారి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ప్రజల్లోకి వెళ్ళి, తెలుగుదేశం పార్టీ చేసిన ప్రగతిని వివరించాలని కోరారు. వైసీపీ వైఫల్యాలను వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కార దిశగా పనిచేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించబోతుందని తెలిపిన పులివర్తి సుధారెడ్డి ఇప్పటి నుంచే ప్రజలతో మమేకం కావాలన్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలపై ఆయా వార్డుల నాయకులు దృష్టి సారించడంతోపాటు నాని గారి దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిజం ఎక్సలెన్సి - 2023కి ఎంపికయిన కొమ్మినేని శ్రీనివాసరావు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్. 28 : "2023 నాటా అవార్డ్ ఇన్ జర్నలిజం ఎక్సలెన్సి" అవార్డ్ కు సీనియర్ జర్నలిస్టు, ఆంధ్ర ప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఎంపిక అయ్యారు. అమెరికా లోని ''డల్లాస్''లో జరిగే ఒక కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేయనున్నారు. ఉత్తర అమెరికా తెలుగు సమితి ( నాటా) ఈ అవార్డును ప్రదానం చేయనుంది.46యేళ్ళ జర్నలిజం లో వివిధ పత్రికలు, ఛానెళ్ళ లో నిబద్ధత తో పని చేసిన సుదీర్ఘ అనుభవం కొమ్మినేని సొంతం. కె.ఎస్.ఆర్ లైవ్ షో పేరున తెలుగు రాష్ట్రాల్లో వారు ప్రసిద్ధులు.నాటా" ఆహ్వానం మేరకు సి. ఆర్. మీడియా అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు అమెరికాకు ఈ నెల 29న (గురువారం) పయనమౌతున్నారు.ఉత్తర అమెరికా తెలుగు సమితి (నాటా) ఆధ్వర్యం లో ఏటా జరిగే తెలుగు ప్రజల ఉత్సవాలను యీ ఏడాది (2023) అమెరికా లోని డల్లాస్ లోని "డల్లాస్ కన్వెన్షన్ సెంటర్"లో నిర్వహిస్తున్నారు. జూన్ 30 నుండి జులై 2 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయి. తెలుగు ప్రజల సంస్కృతి, సాంప్రదాయాలను ప్రోత్సహిస్తూ వివిధ రంగాలలోని ప్రముఖులను, ఆయా రంగాల్లో విశేష కృషి చేసిన పెద్దలను సన్మానించడం జరుగుతుంది.2023 సంవత్సర "నాటా అవార్డు ఇన్ జర్నలిజం ఎక్స్ లెన్స్" అవార్డును అందుకునేందుకు కొమ్మినేని శ్రీనివాస రావు అమెరికాకు జులై 1 నాటికి చేరుకుంటారు. తిరిగి జులై 16 న విజయవాడ చేరుకుంటారు.

# గంజాయి అక్రమ రవాణా నిరోధించి, పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా ఉంచాలి: పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 28 (ప్రజా పాలన ప్రతినిధి): గంజాయి అక్రమ రవాణా నిరోధించి పల్నాడు జిల్లాలో గంజాయి జిల్లాగా ఉంచాలని పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి అన్నారు.పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో గంజాయి ముఠా గుట్టురట్టు చేసిన నరసరావుపేట 2వ పట్టణ పోలీసులు.14 కేజీల గంజాయిని, ఒక కారుని సీజ్ చేసి, ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు.బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ గంజాయి కేసుకు సంబంధించి వివరాలు వెల్లడించిన ఎస్పీ . పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృత సోదాలు మరియు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించడం జరిగినది. దీనిలో భాగంగా నరసరావుపేట D.S.P కె.వి. మహేష్ పర్యవేక్షణలో నరసరావుపేట 2వ పట్టణ CI పి. వీరేంద్ర బాబు అధ్వర్యంలో ఎస్సై Sk.రహమతుల్లా మరియు వారి సిబ్బంది గంజాయి రవాణా మరియు వినియోగం గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ డ్రైవ్ లో భాగంగా ది.28.06.2023 వ తేదీన SI SK. రహమతుల్లా తన సిబ్బందితో కొంతమంది వ్యక్తులు నరసరావుపేట పట్టణంలోని గుంటూరు రోడ్డులో గంజాయిని అక్రమంగా కలిగి ఉన్నారన్న సమాచారంతో దాడులు నిర్వహించి గంజాయి విక్రయం మరియు రవాణా చేసే ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి 14 కేజీల గంజాయి ని, కారు ను స్వాదినం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగినదిపల్నాడు జిల్లా కు చెందిన 1. ముత్తుపాటి అమర్, 2. మర్రి చిన్న కోటేశ్వర రావు, 3. జంగా నరేంద్ర, 4. వాసిమల్ల జాషువా డానియేల్ అను వారు చెడు వ్యసనాలకు అలవాటు పడి సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని అందుకు గాను గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించుదాము అని నిర్ణయించుకున్నారు. అందుకు గాను విశాఖపట్నం కు చెందిన నెమలి వీరబాబు, వాంకడావత్ బాలాజీ ల వద్ద నుండి గంజాయిని తక్కువ ధరకు కొని అధిక ధరకు అమ్మి వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ది. 28.06.2023 వ తేదీన మధ్యాహ్నం సమయంలో నెమలి వీరబాబు, వాంకడావత్ బాలాజీ లు KA01AA4246 అను నెంబరు గల టాటా ఇండిగో కారులో గంజాయిని విశాఖపట్టణం నుండి నరసరావుపేట కు తీసుకొని వచ్చి, గుంటూరు రోడ్డులో అమర్, చిన్న కోటేశ్వర రావు, నరేంద్ర, జాషువా డానియేల్ లకు గంజాయిని అమ్ముతుండగా అదుపులోనికి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్పీ రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా నిరోధించి, పల్నాడు జిల్లాను గంజాయి రహిత జిల్లాగా చేసేందుకు నిఘా పటిష్టం చేసి, ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఎస్పీ పేర్కొన్నారు. స్థానిక పోలీసులతో ప్రత్యేక బృందాలతో నిరంతరం విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నట్లు, లాడ్జ్ యజమానులు అనుమానిత వ్యక్తుల వివరాలను పోలీసులకు అందజేయాలని తెలిపినట్లు వివరించారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడకుండా పాత నేరస్తులు, రౌడీషీటర్లపై నిఘా పెట్టామని అన్నారు. పల్నాడు జిల్లా లో నాటు సారాయి తాయారు చేసి అమ్ముతున్న 17 మంది పై PD ఆక్ట్ అమలు పరచి జైలు కు పంపిచడం వలన జిల్లా లో నాటు సారాయిని నిర్మూలించడం జరిగిందన్నారు. రెండు రోజుల క్రితం, గంజాయి అమ్ముతూ 3 కేసులు ఉన్న దుర్గి మండలం కు చెందిన ఒక మహిళ పై PD ఆక్ట్ అమలు పరచి జైలు కు పంపిచడం జరిగిందన్నారు. గంజాయి వినియోగాన్ని నివారించేందుకు, మత్తుపదార్ధాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, వారికి డి-అడిక్షన్ సెంటర్లలో కౌన్సెలింగ్ నిర్వహించడం, అక్రమరవాణా విక్రయాలు చేసే వారిలో పరివర్తన కార్యక్రమం ద్వారా మార్పు తీసుకురావడం వంటి చర్యలు సత్ఫలితాలనిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు బానిసై, వారి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవుపలికారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న కళాశాలల వద్ద మాధక ద్రవ్యాల దుర్వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి అవగాహన సదస్సులను మరియు హోర్డింగ్స్ ఏర్పాటుచేసినట్లు తెలిపారు.

## ఆర్టీసీకి ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణ



నూజివీడు, జూన్ 28, ప్రజాపాలన ప్రతినిధి:నూజివీడు పట్టణంలోని ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న 80 బస్సులకు శ్రీ భాను దంత వైద్యశాల రూట్ కెనాల్ ట్రీట్మెంట్ సెంటర్ నిర్వాహకులు, దంత వైద్యులు డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు బుధవారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు, ఆర్టీసీ కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణగా అందించడం అభినందనీయమన్నారు. డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. లయన్ పి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండులో కావలసిన అవసరాలను తెలియచెప్పగానే, స్పందించి ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు వితరణగా అందిస్తానని ముందుకు వచ్చిన డాక్టర్ దేవిశెట్టి దినేష్ బాబు నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. కరోనాకు ముందు నుండి ఎన్నో సామాజిక సేవలు చేసిన డాక్టర్ దినేష్ బాబు వైద్యరంగంలో ఓ విలక్షణమైన వ్యక్తిగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత, వైద్యులు దేవిశెట్టి దినేష్ బాబు మాట్లాడుతూ సామాజిక సేవ పౌరుల బాధ్యతగా గుర్తించాలని, తన వంతు సాధ్యమైనన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా స్థానికంగా ఉన్న ఏపీఎస్ఆర్టీసీ డిపోలో బస్సులలో ఎమర్జెన్సీ ఫస్ట్ ఎయిడ్ మెడికల్ కిట్లు అవసరమని లయన్ పి కృష్ణ ప్రసాద్ తెలపడంతో, తాను ముందడుగు వేసి అందరికీ ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. అవకాశాన్ని బట్టి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. ఆర్టీసీ కార్మికులకు అందుబాటులో దంత వైద్య సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

## ఆధారాలు లేకుండా దుష్ప్రచారం చేస్తే ఊరుకునేది లేదు: వ్యవసాయ ఏఎంసి చైర్మన్ ఆకుల



పొన్నూరు జూన్28( ప్రజా పాలన ప్రతినిధి) : హత్య రాజకీయాలు చీకటి వ్యాపారాలకు మారుపేరుగా ఉన్న తెదేపా నాయకులు రాజకీయలబ్ధికోసమే వైయస్సార్సీపి నాయకులపై దుష్ప్రచా రానికి తెర తీశారని వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకులవెంకటేశ్వరరావుదుయ్యబట్టారు. స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్కెటింగ్ యార్డ్ లో ఉద్యోగి అయిన షేక్ హుస్సేన్ బాషు ఉద్యోగ నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని హత్యగా చిత్రీకరించి పచ్చ మీడియా ద్వారా రాద్ధాంతం చేసి స్థానిక ఎమ్మెల్యేను వైకాపా నాయకులకు దాన్ని అంటగట్టి తెదేపా నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు . ఈ సందర్భంగా సూపర్వైజర్ అవినాష్ ఇచ్చిన రిపోర్టును బహిర్గతం చేసి చూయించి , అసలు ఎఫ్ఐఆర్ లో ఏముందో తెదేపా నాయకులు సరిగ్గా తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. లేని విషయాలను కూడా ఉన్నట్లుగా చూపి వైకాపా నాయకుల పై బురద జల్లడం ద్వారా లబ్ధి పొందేందుకు వారు చేస్తున్న విఫ్ల ప్రయత్నాలను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆయన పేర్కొన్నారు. హత్య రాజకీయాలు చేస్తున్నది ఎవరో ప్రజలకు బాగానే తెలుసని ఆయన పేర్కొన్నారు .సందర్భంగా మల్లెల రాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర నిషా లో ఉన్న మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబురావు ఒళ్ళు మరిచి మాట్లాడటాన్ని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. అసలు ముందు నీ చరిత్ర ఏమిటో తెలుసుకోవాలని, నరేంద్ర నిషా లోంచి బయటికి వచ్చి ఎస్సీలకు ఏదైనా మంచి చేస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన హితవు పలికారు. టిడిపి హయాంలో నీలా సుధాకర్ ,డాక్టర్ రాజారావు, తమలాంటి ఎందరో వైకాపా నాయకులపై తప్పుడు కేసులు బనాయించి కులాల మధ్య చిచ్చులు పెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీ నాయకులదేనని ఆయన దుయ్యబట్టారు. నీతి నిజాయితీతో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులపై బురద జల్లడం ద్వారా లబ్ధి పొందాలని చూడటం సరైన పద్ధతి కాదని, పార్టీ మెప్పుకోసం తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని ఈ విషయంలో ఓపెన్ డిబేట్ కు తాము సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ నాయకుడు ఎందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఏ పనిలేని ఖాళీగా ఉన్న తేదేప నాయకులకు వైయస్సార్సీపి నాయకులపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. షేక్ హుస్సేన్ బాషు మరణం బాధాకరమని, ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ ఓనరు తెదేపా కార్యకర్తలేనని కానీ దాన్ని వైకాపాతో అంతకట్టడాన్ని సరైన పద్ధతి కాదని ఆయన హితువు పలికారు. ఇటువంటి దుష్ప్రచారాలు చేస్తే ఖబర్దార్ సహించేది లేదని ఆయన పేర్కొన్నారు పోటీ పడితే అభివృద్ధిపై పడాలని రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి దుష్ప్రచారాలకు పాల్పడటం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. పెరికలకృష్ణమోహన్ మాట్లాడుతూ షేక్ హుస్సేన్ బాషు మృతిని రాజకీయ లబ్ధి కోసం తెదేపా నాయకులు వాడుకోవడాన్ని తప్పుపట్టారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మాని ప్రజల మన్ననలు పొందేందుకు ఏదైనా మంచి చేయాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలోపొన్నూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరావు , జిల్లా ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పెరికల కృష్ణమోహన్, స్టేట్ ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారాయణ ,మార్కెట్ యార్డ్ బోర్డు డైరెక్టర్ మల్లెల రాజు ,ఆలూరు గ్రామ సీనియర్ నాయకులు అధిశేషు , ఎస్ టి నాయకులు యాందేటి వెంకట సుబ్బయ్య ,దేవరకొండ గోపీ , మైనార్టీ నాయకులు షేక్ సుభాని పార్టీ కార్యకర్తలు నాయకులు ప్రముఖులు పాల్గొన్నారు.

## కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్య సేవాపురస్కారం



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి:'మాకొద్దీ నల్లదొరతనం' అంటూ నినదించిన తొలి అంబేద్కరిస్టు కవి కుసుమ ధర్మన్న పేరిట ఆయన మనవరాలు డా. రాధా కుసుమ ఏర్పాటు చేసిన 'కుసుమ ధర్మన్న కళాపీఠం' విజయవాడకు చెందిన నవమల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ ని సాహిత్యసేవా పురస్కారానికి ఎంపిక చేసింది.కలిమిశ్రీ గత మూడున్నర దశాబ్దాలుగా పత్రికారంగంతో మమేకమై వున్నారు. ఆంధ్రపత్రికతో మొదలైన ఆయన ప్రస్థానం తరువాత ఆంధ్రజ్యోతి, జ్యోతిచిత్ర, విద్య, ధ్యానమాలిక, రేపటికోసం పత్రికల్లో వివిధ హోదాల్లో కొనసాగింది. భారతి సాహిత్య మాసపత్రిక చివరి మూడు సంచికల్లో పని చేసిన అనుభవం ఆయన సొంతం. ప్రస్తుతం గత 16 సంవత్సరాలుగా నవమల్లెతీగ సాహిత్య మాసపత్రికను నిరాటంకంగా నడుపుతూ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎంతోమంది సాహితీవేత్తలకు ఆ పత్రికలో చోటు కల్పిస్తున్నారు. ముఖ్యంగా కొత్తతరం సాహితీవేత్తలను ప్రోత్సహించడంలో ముందడుగు వేస్తున్నారు. నవ్యాంధ్ర రచయితల సంఘం మరియు మల్లెతీగ సాహిత్య సేవాసంస్థల ద్వారా ఎన్నో సాహిత్య కార్యక్రమాలు చేస్తున్నారు. మల్లెతీగ సాహిత్య పురస్కారంతో ఈతరం కవులు రాస్తున్న మంచి కవిత్వాన్ని రికార్డు చేస్తున్నారు. దళిత ఉద్యమ వైతాళికుడు కుసుమ ధర్మన్న గారు 'జయభేరి' పత్రిక నడిపి సమాజాన్ని ఎంతో చైతన్యపరిచారు. కలిమిశ్రీని ఈ పురస్కారానికి ఎన్నుకోవడానికి ప్రధాన కారణం- ఆయన ఎంతో నిబద్ధతతో విలువలతో కూడిన నవమల్లెతీగ సాహిత్య మాసపత్రికను నడపడం, సాహితీసేవా కార్యక్రమాలు నిర్వహించడమేనని కళాపీఠం పురస్కార కమిటీ భావించింది.జులై 16న విజయవాడలో జరిగే ప్రత్యేక సాహిత్య కార్యక్రమంలో కలిమిశ్రీకి కుసుమ ధర్మన్న సాహిత్యసేవా పురస్కారాన్ని కుసుమ ధర్మన్న కళాపీఠం అందజేస్తుంది. ఈ అవార్డుకు రూ.11,116/-ల నగదుతో జ్ఞాపిక, శాలువాతో సత్కారం వుంటుంది.

## పన్నాటి కోటయ్య కర్మ క్రియలకు సాయం



ఏర్పేడు ప్రజాపాల న్యూస్. ఏర్పేడు మండలం నాగంపల్లి గ్రామంలో పన్నాటి కోటయ్య కర్మ క్రియల గాను సిపాయి భరోసా చిత్తూరు ఉమ్మడి ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం 42 కుటుంబ సరుకులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఏ కుటుంబంలో యజమాని మరణించిన ఈ సిపాయి భరోసా ప్రతి ఒక కుటుంబానికి అందజేయగలనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాది దశరధి రామిరెడ్డి, ముని రెడ్డి, వెంకట్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

## 6న వీపీబీ శాస్త్ర ట్రస్ట్ కౌలు వేలం: తాసిల్దార్ సుగుణ

గోకవరం జూన్ 28 ప్రజా పాలన : మండల కేంద్రమైన గోకవరం లో వీపీబీ శాస్త్ర ట్రస్ట్ భూములకు జులై 6 వ తేదీన కౌలు వేలం నిర్వహిస్తున్నామని తాసిల్దార్ సుగుణ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామంలోని సర్వే నంబరు 10/1/.245,249,236లో ఉన్న సుమారు 10 ఎకరాల భూమిని ఈ ఏడాది జులై 1 తేదీ నుంచి వచ్చే ఏడాది జులై 30వరకు సాగు చేసు కునేందుకు జూన్ 6న స్థానిక తహసిల్దార్ కార్యాలయం మధ్యాహ్నం 3 గంటలకు వేలం నిర్వహిస్తున్నారు.ఆసక్తి ఉన్న వారు దరావత్తు సొమ్ము 10 వెలు చెల్లించి వేలంలో పాల్గొనలన్నారు ఈ వేలానికి సంబంధించిన నియమ నిబంధనలు గ్రమ పంచాయతీ. తహసిల్దార్ మండల పరిషత్ పోలీస్ గోకవరం పీఏ సీఎస్ సొసైటీ కార్యాలయంలో నోటీసు బోర్డులు ప్రచురిస్తున్నారు



# "బ్రో" టీజర్ కి డబ్బింగ్ పూర్తి చేసిన పవన్!



ఆంధ్రప్రదేశ్ లో తన రాజకీయ యాత్ర వారాహి విజయ యాత్రలో బిజీగా ఉన్నారు పవన్ కళ్యాణ్. అయితే యంగ్ హీరో సుప్రీం సాయి ధరమ్ తేజ్ తో పవన్ కళ్యాణ్ బ్రో చిత్రం చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ చిత్రం టీజర్ త్వరలో రిలీజ్ కానుంది. టీజర్ కోసం పవన్ డబ్బింగ్ ఫార్మాలిటీలను పూర్తి చేయడానికి భీమవరం వరకు ప్రయాణించారు. డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి కాగా, టీజర్ విడుదలకు దగ్గర్లోనే ఉంది. త్వరలో టీజర్ కి సంబందించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు. బ్రో అనేది తమిళ చిత్రం వినోదయ సీతం యొక్క అధికారిక రీమేక్. ఈ చిత్రానికి సముద్ర ఖని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం జూలై 28, 2023న భారీ విడుదలకు సిద్ధమవుతోంది. జీ స్టూడియోస్ మరియు పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్లపై %u+% విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రియా ప్రకాష్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు, తనికెళ్ల భరణి, రాజా చెంబోలు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# నాగశౌర్య రియల్ లైఫ్ లో రంగబలే!



యంగ్ హీరో నాగశౌర్యకి సరైన సక్సెస్ పడి చాలా కాలమవుతోంది. 'ఛలో' తర్వాత చాలా సినిమాలు చేసాడు. కానీ వాటి సక్సెస్ సౌండ్ అంతగా వినిపించలేదు. యావరేజ్ విజయాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. కానీ రేసులో కొనసాగలంటే ఈ సక్సెస్ సరిపోదు. బాక్సాఫీస్ ని షేక్ చేసే హిట్ కావాలి. అలాంటి విజయం కోసం యంగ్ హీరో తపిస్తున్నాడు. ప్రస్తుతం రెండు..మూడు సినిమాలు చేస్తున్నాడు. వాటిలో ఒకటి 'రంగబలి'. పవన్ బాసిరెడ్డి దర్శకత్వం వహిస్తోన్న సినిమా త్వరలో రిలీజ్ కానుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలతో సినిమాపై పాజిటివ్ బజ్ క్రియేట్ అవుతోంది. ఈ సినిమా ప్రమోషన్ లో భాగంగా నాగశౌర్య సినిమా కంటెంట్ ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. వ్యక్తిగతంగా సినిమాలో పాత్ర తనకెంతో దగ్గరగా ఉంటుందన్నాడు. ఇక ఈ సినిమాలో లైన్ చూస్తే బయట ఊరిలో బానిసలా బ్రతికినా..సొంతూరిలో సింహంలా బ్రతకాలి అన్నది కాన్సెప్ట్ . అలా భావించే ఓ కుర్రాడి చుట్టూ తిరిగే కథ. ఆ కథలో కుర్రాడు నాగశౌర్య. అంటే నాగశౌర్య వ్యక్తిగతంగా ఎలా ఫీలవుతాడు? అన్నది ఈసినిమా ద్వారా కొద్దోగొప్పో తెలిసే అవకాశం ఉంది. ప్రతీ మనిషి పేరు మీద సొంత ఇల్లు ఉండకపోవచ్చు. సొంత పొలం ఉండకపోవచ్చు. కానీ సొంతూరైతే ఉంటుందిగా.

ఇలా కొన్ని అంశాల్ని బేస్ చేసుకుని చిత్రాన్ని..అందులో పాత్రల్ని సృష్టించారు. అలాంటి ఓ పాత్ర యాదృశ్చికంగా నాగశౌర్య రియల్ లైఫ్ కి దగ్గరైంది. మరి ఈ కథని..ఆ పాత్రని దర్శకుడు ఎలా ఎగ్జిక్యూట్ చేసాడో చూడాలి. ఇందులో నాగశౌర్యకి జోడీగా యుక్తి తరేజా నటించింది. జోడీ బాగుంటుందని శౌర్య అంటున్నాడు. అలాగే సినిమాలో ఎంతో అందంగా హీరోయిన్ కనిపిస్తుందని అంటున్నారు. సినిమాపై యూనిట్ కాన్ఫిడెంట్ గా ఉంది. హిట్ ఇచ్చి యంగ్ హీరో కెరీర్ ని పట్టాలెక్కించాలని టీమ్ భావిస్తోంది. అలాగే నాగశౌర్య 'నారీ నారీ నడుమ మురారీ'..'పోలీస్ వారి హెచ్చరిక' సినిమాలు చేస్తున్నాడు. అవి సెట్స్ లో ఉన్నాయి.

# "ఆదిపురుష్" హిందీ వెర్షన్ హిట్.?




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా కృతి సనన్ హీరోయిన్ గా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "ఆదిపురుష్" కోసం అందరికీ తెలిసిందే. మరి రామాయణం ప్రేరణగా తీసిన ఈ చిత్రం రిలీజ్ అయ్యాక పలు కాంట్రవర్సీ లను ఎదుర్కోక తప్పలేదు. ఇక ఈ భారీ చిత్రం అయితే భారీ ఓపెనింగ్స్ ని వరల్డ్ వైడ్ గా అనుకుంది కానీ అనుకున్న రేంజ్ వసూళ్లు అయితే ఈ చిత్రానికి కొనసాగలేదు. అయితే ఈ చిత్రానికి వరల్డ్ వైడ్ భారీ బిజినెస్ జరిగింది. కానీ హిందీలో అయితే ఈ సినిమా హిందీ వెర్షన్ లో మాత్రం హిట్ అయ్యినట్టుగానే టాక్ మొదలైంది. హిందీలో ఈ చిత్రం టి సిరీస్ వారి సొంతం రిలీజ్ అయినప్పటికీ హిందీ వసూళ్లతో అయితే అలా సరిపోయిందని అంటున్నారు. దీనితో నార్త్ వసూళ్లతో ఆదిపురుష్ చిత్రం హిట్ అనే టాక్ ఇప్పుడు నడుస్తుంది. అయితే ఓవరాల్ గా మాత్రం ఈ చిత్రం అనుకున్న రేంజ్ పెర్ఫామెన్స్ ని బాక్సాఫీస్ దగ్గర చెయ్యలేదనే చెప్పాలి.

# ఆ స్టార్ హీరోయిన్ ఇంత గ్యాప్ ఎందుకు తీసుకున్నట్లు?



అనీల్ కపూర్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన సోనమ్ కపూర్ అనతి కాలంలో స్టార్ హీరోయిన్ల లీగ్ లో చేరింది. వైవిధ్యమైన పాత్రలతో పాటు నాయికా ప్రాధాన్యత గల చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించింది. సోనమ్ పెర్ఫార్మెన్స్ తోనే వేగంగా లేడీ ఓరియేంటెడ్ సినిమాల్లో అవకాశాలు అందుకోగల్గింది. సాధారణంగా ఉమెన్ సెంట్రిక్ చిత్రాలకు రీచ్ అవ్వాలంటే? నటిగా స్టార్ డమ్ పీక్స్ లో ఉంటే తప్ప పనవ్వదు. కానీ సోనమ్ ఆ రేంజ్ కి రీచ్ కాకుండానే కేవలం ప్రతిభతోనే ఆ తరహా పాత్రలు అందుకున్న ఏకైక నటిగా చెప్పొచ్చు. అయితే పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చేసింది. ఆ వెంటనే గర్భం దాల్చడంతో కొన్నాళ్ల పాటు వెండి తె రపై సోనమ్ మెరుపులే కరువయ్యాయి. ఆమె సినిమాలు చేసి నాలుగేళ్లు అవుతుందంటే? నమ్ముతారా? అవును! సోనమ్ కపూర్ నటించిన సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి నాలుగేళ్లు అవుతుంది. మధ్యలో కరోరా కారణంగా రెండేళ్లు తీసేసినా సోనమ్ కుటుంబ జీవితం కోసం రెండేళ్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఆమె చివరిగా 'ది జోయ్ ఫ్యాక్టరీ'లో నటించింది. ఆ తర్వాత 'ఏకెవర్సెస్ ఏకె' లో గెస్ట్ అప్పిరియన్స్ ఇచ్చింది. ఆ తర్వాత సోనమ్ బాలీవుడ్ లోనే పత్తా లేకుండా పోయింది. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో పరిమితం ఫోటోలతో టచ్ లో ఉండటం తప్ప ఇక్కడా మరీ అంత యాక్టివ్ గా లేదు. అయితే రావడం ఆలస్యమైనా బలమైన కంటెంట్ ఉన్న సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ బ్యూటీ 'బ్లైండ్ ' అనే ఓ సినిమా చేస్తుంది. జియో అనే ఓ అంధురాలి పోలీస్ పాత్రలో నటిస్తుంది. షోమ్ ముఖీజా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ఇదొక క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. స్కాట్ లాండ్ లో తప్పిపోయిన చాలా మంది మహిళలకు సంబంధించిన కేసులో సాయం చేస్తానంటూ సోనమ్ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుం టుంది. సినిమా సమాజానికి చక్కని సందేశాన్ని ఇస్తుందని యూనిట్ ధీమా వ్యక్తం చేస్తుంది. కంటెంట్ పరంగా సినిమా హైలైట్ అవుతుంది. దీంతో సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడుతున్నాయి. కంటెంట్ ఎంపికలో సోనమ్ ప్రత్యేకత వేరు. కమర్శియల్ సినిమాలకంటే నటనకు..పాత్రకి గుర్తింపు వచ్చేలా జాగ్రత్త పడుతుంది. ఈ క్వాలిటీనే సోనమ్ ని మిగతా భామల నుంచి వేరు చేస్తుంది.

# కీరవాణి తనయుడి కోసం మెగా సపోర్ట్




మెగాస్టార్ చిరంజీవి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండటం ఆయన గొప్ప లక్షణం. ఆయన్ను చూసే ఎంతో మంది స్ఫూర్తి చెంది సినిమా ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టారు. అలాగే చిరు కూడా ఎంతో మంది నటీనటులను టెక్నీషియన్స్ ను ప్రోత్సహిస్తూనే ఉంటారు. అప్ కమింగ్ హీరోస్ డైరెక్టర్స్ చేసే కొత్త సినిమాలకు విషెస్ తెలుపుతూ వారి ప్రమోషన్ ఈవెంట్లకు హాజరై వారిలో ఉత్సాహాన్ని నింపుతారు. తాజాగా భాగ్ సాలే టీమ్ కు మెగాస్టార్ చిరంజీవి బెస్ట్ విషెస్ తెలిపారు. శ్రీసింహా కోడూరి హీరో గా నటించిన కొత్త సినిమానే భాగ్ సాలే. నేహా సోలంకి హీరోయిన్ గా నటించింది. జూలై 7న విడుదల కు సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి... సినిమా ట్రైలర్ చూసి బాగుందని ప్రశంసించారు. మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ .. భాగ్ సాలే సినిమా ట్రైలర్ బాగుంది. శ్రీసింహా తనకంటూ ఓ ప్రత్యేక ఇమేజ్ ఏర్పర్చుకుంటున్నాడు. కామెడీ మాస్ ఎంటర్ టైనింగ్ తో పాటు క్రైమ్ నేపథ్యం సినిమాలు చేస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. శ్రీసింహా.. కీరవాణి గారి అబ్బాయి అని అతను హీరోగా పేరు తెచ్చుకునే వరకు నాకు తెలియదు. వారసుడిగా కాకుండా తను స్వతహాగా ఎదగాలని ప్రయత్నిస్తు న్నాడు. కీరవాణి గారికి పేరు తెచ్చేంతగా గుర్తింపు సంపాదిం చుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే కాలభైరవ అంటే చరణ్ కు చాలా ఇష్టం. ఇకపైనా కూడా వీరు మంచి అవకాశాలతో తమ ప్రతిభను చాటుకోవాలి. దర్శకుడు ప్రణీత్ బ్రహ్మండంగా ఈ సినిమాను రూపొందించారు. అలాగే నిర్మాత అర్జున్ దాస్యన్ మంచి ప్రయత్నం చేశారు. ఈ సినిమా జూలై 7న విడుదలవుతోంది. సినిమా సూపర్ హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. భాగ్ సాలే సినిమా విషయానికొస్తే.. ఈ చిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై బిగ్ బెన్ సినీ వ్యాలీ మూవీస్ అసోసియేషన్ తో అర్జున్ దాస్యన్ యష్ రంగినేని కల్యాణ్ సింగన మల సంయుక్తంగా నిర్మించారు. సోలంకి కథానాయిక. ప్రణీత్ బ్రాహ్మండపల్లి దర్శకత్వంలో క్రైమ్ కామెడీ గా ఈ సినిమా రూపొందింది.

# వరుణ్ తేజ్ "గాండీవధారి అర్జున" షూటింగ్ పూర్తి!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై ఆక్టేన్ యాక్షన్ డ్రామా గాండీవధారి అర్జున. ఈ చిత్రంలో ఏజెంట్ ఫేమ్ సాక్షి వైద్య హీరోయిన్ గా నటిస్తుంది. మొత్తం షూటింగ్ పూర్తయినట్లు మేకర్స్ ప్రకటించడంతో ఈరోజు సినిమా మరోసారి వార్తల్లో నిలిచింది. ముందుగా ప్రకటించినట్లుగా, ఈ చిత్రం ఆగష్టు 25, 2023 న విడుదల కానుంది. అదే విషయాన్ని ప్రకటించడానికి ఒక అద్భుతమైన పోస్టర్ ను విడుదల చేసారు మేకర్స్. ఈ పోస్టర్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ చిత్రంలో పలువురు ప్రముఖ నటీనటులు కీలక తారాగణం మరియు సిబ్బందిని కలిగి ఉన్నారు. మిక్కీ %జే% మేయర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని బివిఎస్ఎన్ ప్రసాద్ భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.


## మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :

1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కాంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.